## రేవంత్ రెడ్డికి... అరెస్టుల భయం



(మొదటిపేజీ తరువాయి)

ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు అన్న కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ వీరీద పెట్టిన శ్రద్ధ మంచినీళ్ల వీరీద పెట్టమని హితవు పలికారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహా అన్ని రద్దు చేశారని విమర్శించారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నా పెద్దన్న అంటారని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్‌లో రాహుల్, రేవంత్ రెండు నాలుకలు అని విమర్శించారు. ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి తాను విసిరిన ఛాలెంజ్ పట్ల సప్పుడు చేయలేదన్నారు. ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండరు. హుజురాబాద్ వెళ్ళిపోతారని విమర్శనాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ తరఫున బరిలో నిలిచిన లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. రాముడిని మొక్కుదాం బీజేపీని తొక్కుదాం. అంటూ నినాదాలు చేశారు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని ఓడిరచాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ ప్రధాని మోదీ ఇద్దరూ కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

## నేడు రంజాన్

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో... బస్సు బోల్తా 15 మంది మృతి



(మొదటిపేజీ తరువాయి)

చెందగా పలువురు గాయపడ్డారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. డిస్టలరీ కంపెనీకి సంబంధించిన 30 మంది ఉద్యోగులను బస్సులో ఇళ్లకు తీసుకెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణు డియో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు

### హనుమంత వాహనంపై దర్శనమిచ్చిన స్వామి



**తిరుపతి ఏప్రిల్ 10(నిఘా న్యూస్):** తిరుపతి కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు హనుమంత వాహనంపై దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు గజ వాహనంపై రాములవారు దర్శనమిస్తారని వేద పండితులు వివరించారు. మరోవైపు తిరుమలలో భక్తులరద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు నేరుగా క్యూల్కెన్లో నిలబడి దర్శనం చేసుకుంటున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 55,756 మంది భక్తులు దర్శించుకోగా 17,866 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 2.71 కోట్లు వచ్చిందన్నారు.

## కంటోన్మెంట్ టిక్కెట్ ఖరారు



(మొదటిపేజీ తరువాయి)

మరణించిన కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె నివేదిత. 2023 ఫిబ్రవరిలో సాయన్న కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. 2023 నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాయన్న కుమార్తె లాస్య నందితకు కేసీఆర్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో లాస్య నందిత విజయం సాధించారు. కానీ, ఎన్నికల ఫలితాలు విడుదల్కెన మూడు నెలల వ్యవధిలోనే లాస్య నందిత ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

## పవన్‌కు ఇసి నోటీసులు

**అమరావతి ఏప్రిల్ 10(నిఘా న్యూస్):** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు ఎన్నికల కమిషన్ బుధవారం నోటీసులు ఇచ్చింది. ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు విరుద్ధంగా పవన్ మాట్లాడారని ఈసికి ఏప్రిల్ 8న విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి స్కాం స్టార్, లాండ్ గ్రాబర్, సాండ్ అండ్ లిక్కర్ ఎంపరర్ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు పవన్‌కల్యాణ్‌కు ఈసీ నోటీసులిచ్చింది. 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో కోరింది.

# జగన్ వస్తున్నాడంటే... పారిశ్రామిక వేత్తలు పారిపోతారు

(మొదటిపేజీ తరువాయి)

కలిసి బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ నాకు అనుభవం ఉంది. పవన్ కళ్యాణ్ కు పవర్ ఉంది. రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడ్కెంది. రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులే. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు కలిశాయి. జెండాలు వేరైనా అజెండా ఒక్కటే జగన్ ను భూస్థాపితం చేయడమే ప్రధాన లక్ష్యం. చీకటి పాలనను అంతం చేయడానికి ఓట్లు చీలకూడదని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కళ్యాణ్. యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ కు పారిపోతాడు. జగన్ చేతిలో చిప్ప పట్టుకుని ఎక్కడికి పోతాడో అప్పుడే చెప్పను. పవన్ కళ్యాణ్, నేను చేసి చూపిస్తాం. 2014 నుంచి 2019వరకు ఏం జరిగిందో అర్థం చేసుకోండి. ఇప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకోండి. ఎన్నికల్లో గెలవడానికి జగన్ ముద్దులు పెట్టారు. హగ్గులిచ్చారు. ఇప్పుడు పిడి గుద్దులు కురిపిస్తున్నారు. ఏపీలోని ప్రతి పౌరుడిని అడుగుతున్నా. అభివృద్ధి కావాలా? సంక్షోభం కావాలా నిర్ణయించుకోండి. దగా పథకాలు కావాలా, దోపిడి లేని పథకాలు కావాలో మహిళలు ఆలోచించాలి. ఇక్కడ ఉన్న పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైతులకు కనీసం గోనెసంచులు ఇవ్వలేని




స్థితిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలుపై మొదటి సంతకం పెడతాం. పేదల ఆస్తులు దొంగిలించిన ఏకైక నాయకుడు జగన్. జగన్ అయిదేళ్ల పాలనలో అప్పులు పెరిగాయి. ఏ ఒక్కరూ బాగుపడలేదన్నారు. ఒక్క జగన్ మాత్రం బాగుపడ్డారు. అధికారం అంటే దోచుకోవడమేనని జగన్ అనుకున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టే నేను, పవన్ కళ్యాణ్ స్వేచ్ఛగా తిరగగలుగుతున్నాం. అయిదేళ్ల పాలనలో మమ్మల్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసు. వచ్చేనెల 13వ తేదీన వీరీరు ఇచ్చే తీర్పుతో తాడేపల్లిలో ఉన్న జగన్ కోట బద్ధలవ్వాలి. ఎన్నికల ముందు ఆయన ఎవరిన్కెనా కలిశాడా. పరదాల చాటునే వెళ్ళారు. జగన్ వస్తున్నాడంటే పారిశ్రామిక వేత్తలు పారిపోతారు. నేను వస్తున్నానంటే, పారిశ్రామిక వేత్తలు తరలివస్తారని బాబు అన్నారు. వాలంటీర్లను ఉద్దేశించి తణుకు సభలో బాబు మాట్లాడారు. 'వాలంటీర్లు కంగారు పడవద్దు వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుంది. రాజీనామాలు చేయవద్దు. వీరీకు అండగా ఉంటాం. అవసరమయితే పది వేలు కాదు, లక్ష రూపాయలు సంపాదించే మార్గం చూపిస్తా. కారుమూరి రూ.840 కోట్ల టీడీఆర్ బాండ్ల పేరుతో దోచుకున్నారు. తణుకులో జనసేన కార్యకర్తలపై దాడి చేశారు. అదే పవన్ కళ్యాణ్ కన్నెర్ర చేస్తే, ఆయన ఎక్కడ ఉంటారో తెలీదు. ధాన్యం తడిసిపోయిందని రైతులు అంటే వారిని బూతులు తిడతారు. అలాంటి మంత్రికి రైతులు బుద్ధి చెప్పాలి. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# జిత్తుల మారి చంద్రబాబు... గాడిదను గుర్రం అని నమ్మిస్తాడు

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మాట్లాడుతూ మనం సిద్ధం సిద్ధం అంటే వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు. ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి. పచ్చవీరీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయని సీఎం జగన్ మండిపడ్డారు. అందుకే ఇవి కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని మనం వేసే ఓటుతో మన తలరాతలు మార్చే ఎన్నికలు అని సీఎం జగన్ అన్నారు. గత 58 నెలలుగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను భరోసా అని అన్నారు. ఇది జగన్ కు చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని ప్రజలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. ఇందులో జగన్ పేదల పక్షపాతి అని అన్నారు. కాబట్టి, కుటుంబంలోని ప్రతి ఓటు వైఎస్ఆర్ సీపీకి వేయాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒకరు లోత్కెన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని

అన్నారు. జగన్ కు ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న మంచి అంతా కొనసాగుతుందని చంద్రబాబుకు ఓటు వేస్తే ఈ మంచి, పథకాలు అన్ని ఆగిపోతాయని అన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల సవీరీపంలో అయ్యప్ప నగర్‌లో వైఎస్ఆర్ సీపీ మేమంతా సిద్ధం పేరుతో భారీ సభ నిర్వహించారు. చంద్రబాబు అంటేనే ఎన్నికల ముందు గంగ. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. లకలక అంటూ పేదల రక్తాన్ని తాగే చంద్రముఖి. చంద్రబాబు గురించి ఎల్లో వీరీడియా చేస్తున్న ప్రచారం చూద్దాం. వీరు ఎంత ప్రమాదకారి అంటే వీరు చంద్రబాబుతో కూడబలుక్కొని ఒక గాడిదను తీసుకొస్తారు. ఆ గాడిదను గుర్రం అంటూ పదే పదే ఊదరగొడతారు. వీరి మోసపు రాజకీయాలు గత 30 ఏళ్లుగా చేసుకుంటూ వస్తూ ఉన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని వీరు భ్రమ కల్పిస్తారు. 2014కు ముందు ఇవే చెప్పారు. చంద్రబాబు అధికారం లోకి ఇప్పటిదాకా మూడు సార్లు వచ్చారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఇంత సుదీర్ఘ సమయంలో వీరీ ఇంట్లో, చుట్టుపక్కల ఎవరికైనా గవర్నమెంట్ జాబు వచ్చిందా వీరీ





బిడ్డ జగన్ వచ్చాక ఏకంగా వీరీ గ్రామాల్లోనే సచివాలయాలు నిర్మించి అందులో లక్షా 30 వేల ఉద్యోగాలు నియామకం చేశాం. వారిలో నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు 80 శాతం మంది పని చేస్తున్నారని జగన్ అన్నారు. వీరీ బిడ్డ అధికారంలోకి వచ్చాక ఒక్క వైద్య రంగంలోనే 54 వేల పోస్టులు భర్తీ చేశాడు. గతంలో ఇదే కాలంలో చంద్రబాబు కేవలం 32 వేల ఉద్యోగాలను మాత్రమే నియామకం చేశారు. మరి జాబు కావాలంటే చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారా. చంద్రబాబు హయాంలో ఒకరికైనా మంచి జరిగిందా. జాబు రావాలంటే ఎవరు కావాలి జాబు రావాలంటే ఫ్యాను రావాలా లేక తుప్పు పట్టిన సైకిల్ రావాలా, అధికారంలోకి రాగానే 2 లక్షల 31 ఉద్యోగాలు భర్తీ చేశాం. పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. గతంలో రైతుకు ఏవీరీ చేయని చంద్రబాబు ఇప్పుడు మేలు చేస్తాడట. చంద్రబాబుది బోగస్ రిపోర్ట్ జగన్‌ది ప్రోగ్రెస్ రిపోర్ట్. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబే. 'కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్న వ్యక్తి చంద్రబాబు అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు చేశాడా పగటిపూట 12 గంటల ఉచిత విద్యుత్ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానన్నాడు. విడిపించాడా?

సున్నా వడ్డీ, ఇన్‌పుట్ సబ్సిడీ ఎగ్గొట్టేశాడు.. మనం వచ్చాక రైతన్నకు తోడుగా ఉన్నాం. విత్తనం నుంచి పంట కొనుగోలు వరకు రైతున్నకు తోడుగా ఉన్నాం. రైతన్నకు చంద్రబాబు చేసిందేవీరీ లేదని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రతి ఏడాది రైతు భరోసా ద్వారా రూ. 13,500 ఇచ్చాం. పగటిపూటే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రతి గ్రామంలోనూ రైతు భరోసా కేంద్రాలు నెలకొల్పాం రూ.64 వేల కోట్లతో ధాన్యం సేకరణ చేపట్టాం. ఏ సీజన్‌లోని ఇన్‌పుట్ సబ్సిడీని ఆ సీజన్‌లోనే ఇస్తున్నాం. సున్నా వడ్డీకే రుణాలిచ్చాం. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించాం అని సీఎం జగన్ వివరించారు.

వాలంటీర్ల వ్యవస్థను చూస్తుంటే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పెరిగెడుతున్నాయి. వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చంద్రబాబు అంటున్నాడు. ఇలాగైనా జగన్ పాలన బావుందని చంద్రబాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు వీరీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది. తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. ఊసరవెల్లిను మించి రంగులు మారుస్తున్న చంద్రబాబును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎండగట్టారు. ఇలాగైనా జగన్ పాలన బావుందని బాబు ఒప్పుకున్నాడు. ఇన్నాళ్లూ వాలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు విషం చిమ్మారు. ఇప్పుడు వాలంటీర్లకు రూ. 10వేలు ఇస్తామంటున్నారు.. ఇంతకంటే జగన్ పాలనకు వీరీరిచ్చే సర్టిఫికెట్ ఏం ఉంటుంది?. ప్రజలు తిరగబడే సరికి చంద్రబాబు మారిపోయాడు. ఇప్పుడు వాలంటీర్లను మెచ్చుకుంటున్నారు. మంచి చేశాం కాబట్టే ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్నాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. దోచుకోవడం, దోచుకున్నది దాచుకోవడం బాబు మనస్తత్వం. అవ్వాతాతలకు ఇంటి వద్దే అందాల్సిన పెన్షన్ ఆపారు. నిమ్మగడ్డ రమేష్‌తో ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేయించారు. అవ్వాతాతలను ఇబ్బంది పడేలా చేశారు' సీఎం జగన్ ధ్వజమెత్తారు.

# పతంజలి క్షమాపణలు తిరస్కారం

(మొదటిపేజీ తరువాయి)

బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ దాఖలు చేసిన అఫిడవిట్ ను బుధవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. బాబా రామ్‌దేవ్ కోర్టు ధిక్కార చర్యలను తేలికగా తీసుకుంటున్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ ఆదేశాలను పదేపదే ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందకు క్షమాపణ సరిపోదని, కోర్టు ధిక్కరణ చర్యలకు సిద్ధంగా ఉండండని హిమా కోహ్లీ, అహ్సనుద్దీన్ అమానుల్లాలతో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. వారి క్షమాపణలను అంగీకరించబోమని, చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. వారివురు సమర్పించిన ప్రమాణ పత్రాలను జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసులో తాము ఉదారంగా వ్యవరించలేమంటూ స్పష్టంచేసింది. పతంజలి ధిక్కరణ కేసులో బుధవారం విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. వీరీరు కోర్టు పట్ల ఏ విధంగా అయితే అలక్ష్యంగా వ్యవహరించారో.. అలానే వీరీ క్షమాపణ పట్ల మేమెందుకు వ్యవహరించకూడదు, వీరీ క్షమాపణ వీరీద మాకు నమ్మకం లేదు. దాన్ని తిరస్కరిస్తున్నాం అని ధర్మాసనం పేర్కొంది. తమకు క్షమాపణలు చెప్పడానికి ముందే వారు తమ అఫిడవిట్లనను వీరీడియాకు పంపారు. నిన్న రాత్రి 7.30 గంటల వరకు అవి మాకు అప్‌లోడ్ అవ్వలేదు. దీనిబట్టి ప్రచారం కోరుకుంటున్నారని అర్థం



అవుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది కేవలం ఒక ఎఫ్ఎంసీజీ కంపెనీకి సంబంధించిన వ్యవహారం కాదని, న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘిస్తే ఏం జరుగుతుందనే విషయం సమాజంలోకి వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొంది. తప్పుదోవ పట్టించే ప్రకటనల విషయంలో చర్యలు తీసుకోనందుకు ఉత్తరాఖండ్ ల్కెసెన్సింగ్ అథారిటీని సైతం మందలించింది. పదే పదే ఉల్లంఘనలు జరుగుతున్నా హెచ్చరించి విడిచిపెట్టడం తప్ప అధికారులు చర్యలు తీసుకోకుండా ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించింది. ల్కెసెన్సింగ్ అథారిటీలో ఉన్న ముగ్గురు అధికారులను ఇప్పుడే సస్పెండ్ చేయాలని ధర్మాసనం పేర్కొంది. పతంజలి తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ధర్మాసనం ముందు మాట్లాడుతూ జీవితంలో మనుషులు తప్పులు చేస్తుంటారు. అయితే, అటువంటి కేసుల్లో వ్యక్తులు బాధపడాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనికి ప్రతిస్పందించిన అత్యున్నత న్యాయస్థానం న్యాయవాదిని మందలించింది. మేం అంధులు కాదు. ఈ విషయంలో ఉదారంగా వ్యవహరించాలనుకోవడం లేదు అని ధర్మాసనం బదులిచ్చింది. పతంజలి డయాబెటిస్, ఆస్తమా వంటి వ్యాధులను ఆయుర్వేదిక్ మందులు, యోగాతో పూర్తిగా నయం చేస్తుందని అడ్వర్టైజింగ్ చేయడాన్ని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ తప్పుబట్టింది. రామ్ దేవ్ బాబా మెడిసిన్ వాడకంపై వ్యతిరేకంగా సోషల్ వీరీడియాలో ప్రచారం చేస్తున్నారని కోర్టుకు ఫిర్యాదు చేసింది. రామ్‌దేవ్‌పై భారత శిక్షాస్మృతి లోని 188, 269, 504 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గతంలో కోవిడ్ 19 వ్యాక్సినేషన్‌కు వ్యతిరేకంగా పతంజలి వ్యవస్థాపకులు రామ్ దేవ్ బాబా క్యాంపెయిన్ నిర్వహించిందని ఆరోపిస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పతంజలి ఆయుర్వేదిక్ వ్యాధుల్ని వెంటనే, పూర్తిగా నయం చేస్తుందని చేసిన యాడ్స్ పై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. ఇలాంటి ఫాల్స్ ఇన్ఫర్మేషన్ తో యాడ్స్ పబ్లిసిటీ చేసినందుకు పతంజలిపై చర్యలు తీసుకుంటాయని సుప్రీంకోర్టు హెచ్చరించింది.

### భువనగిరి నేతలకు

## రేవంత్ దిశానిర్దేశం



(మొదటిపేజీ తరువాయి)

విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ నిర్వహించాలని సీఎం సూచించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సాగాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.

### మోడీ ఫోటోతో వస్తే...

## ఓటమి ఖాయం



(మొదటిపేజీ తరువాయి)

నిలదీశారు. కొండగట్టు అంజన్నను లిక్కర్ రాణి మోసం చేసిందని, పెద్ద విగ్రహం పెడతామని శఠగోపం పెట్టిందన్నారు. అందుకే అంజన్న ఆగ్రహించాడని, బీఆర్ఎస్, బీజేపీలవి మోసపూరిత హావీరీలని మండిపడ్డారు. ఇకపోతే డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఉన్నచోట్ల కాంగ్రెస్ ఓట్లు అడగదని, ఇందిరమ్మ ఇండ్లు ఉన్నచోట బీఆర్ఎస్ ఓట్ల అడగవద్దంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. మంత్రి కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పొన్నం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోన్కెనా పక్కాగా అమలు చేసి తీరుతుందని చెప్పారు. కొండగట్టు అంజన్న ఆశీస్సులతో తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో కేసీఆర్, వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంటుకు ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. బండి సంజయ్ మతపరమైన అంశాలు కాకుండా ప్రజలకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఎన్నడూ కారులోంచి కాలు కింద పెట్టని వినోద్ కుమార్ ఇవాళ మార్నింగ్ వాక్ పేరుతో ఓటర్లను ప్రజలను మోసం చేస్తున్నారని పొన్నం విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంటు స్థానానికి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలిసి కృషి చేస్తామని చెప్పారు. కొండగట్టు అంజన్న సన్నిధి నుండే ఎన్నికల పోరును ప్రారంభిస్తున్నానని తెలిపారు. బండి సంజయ్, వినోద్ కుమార్ లు అబద్దాల ప్రచారం మానుకొని నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని హితవు పలికారు. బీజేపీ ఎంపీ బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోదీ ఫోటో పెట్టుకుని ఎన్నికలకు వెళ్ళే దమ్ముందా బండి సంజయ్ అంటూ ప్రశ్నించారు.

## కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు

(మొదటిపేజీ తరువాయి)

తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు వారానికి రెండుసార్లు మాత్రమే తన లాయర్లను కలవడానికి అనుమతి ఉంది. అయితే. వారానికి ఐదుసార్లు కలిసేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టుని కోరారు. ఆ విజ్ఞప్తిని న్యాయస్థానం రిజెక్ట్ చేయడంతో ఇంతకు ముందులా వారానికి రెండుసార్లు మాత్రమే లాయర్లను కలవడానికి వీలుంటుంది.

మరోవైపు తన అరెస్ట్, రిమాండ్‌ని సవాల్ చేస్తూ ఢల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని మనీలాండరింగ్‌పై ఈడీ తగిన ఆధారాలు చూపించిందని గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని హైకోర్టు స్పష్టం చేసింది. తమ ముందు ఉంచిన ఫైల్స్, మెటీరియల్‌ని బట్టి చూస్తే మాండేట్ ఆఫ్ లా ను అనుసరించిందని స్పష్టమవుతుందని తెలిపింది. ముఖ్యమంత్రికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం ఉండదని జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. దీంతో కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈమేరకు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసినట్లు కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జ్కెన్ తెలిపారు. తన అరెస్ట్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యలె కూడా ఆ పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలా వుండగా కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తమ నేతని ఎదుర్కొనే ధ్కెర్యం లేకే ఇలా అరెస్ట్ చేయించారంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. తాజాగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ఢల్లీ ముఖ్యమంత్రిని జ్కెల్లో ఉంచాలని కోరుకుంటోంది. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్ తన లాయర్‌ని కలిశారు. అప్పుడు ఆయన ఓ సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యేలంతా తమ ప్రాంతాలకు వెళ్లి, ప్రజల సమస్యలను వినాలని ఆదేశించారు. దీని ఆధారంగా కేజీవ్రాల్‌కు వ్యతిరేకంగా విచారణ జరిపిస్తున్నారు. కుటుంబ సభ్యులు, న్యాయవాదుల్ని కలవకుండా అడ్డుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు.

## హబ్సిగూడలో ఈటల ప్రచారం

### హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ కార్పోరేటర్ చేతన



**హబ్సిగూడ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ఎస్ ప్రభాకర్ హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతనతో కలిసి బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని కాకతీయనగర్ పార్క్,సాయిసుక అపార్ట్ మెంట్, రవీంద్ర నగర్ కాలనీ లలో ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయడానికి ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని మల్కాజిగిరిలో భారతీయ జనతా పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు కక్కిరేణి హరీష్ డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ సీనియర్ నాయకులు సంజయ్ పటేల్ న్యాలకొండ సుమన్ రావు అన్నం రాఘవరెడ్డి గడ్డం సాయికిరణ్ జిల్లల రవీందర్ రెడ్డి గాదె శ్రీనివాస్ రఘుపతి గౌడ్, వెంకన్న గౌడ్,రుద్ర శేఖర్, బండి పద్మ సాదినేని గీత, పడతియ నాయక్ రాగి వెంకట్ రెడ్డి రమేష్ నాయక్ అల్కాపురి సురేష్ పుల్లూరి భాస్కర్ కట్ట భాస్కర్ మసిగంపల శివ, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ను ప్రశాంతంగా జరుపుకోవాలి

### రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

### బిఎల్ఆర్ ట్రస్ట్ సేవలు అభినంద నీయం



**సైనిక్ పురి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని మజీద్ ల ఇమామ్ మోజన్ లకు రంజాన్ సందర్భంగా సైనిక్ పురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నూతన దుస్తులు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఎంతో నిష్ఠగా, కఠోర ఉపవాసాలు ఉండి పండుగ జరుపుకుంటున్న సందర్భంగా ఇమామ్ మోజన్ లకు సాంప్రదాయ నూతన దుస్తులు అందజేస్తున్న బిఎల్ఆర్ ట్రస్ట్ వారికి అభినందనలు తెలియజేశారు. ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు . అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దుస్తులు పంపిణీ చేస్తామని లాస్ట్ ఇయర్ మినిస్టర్ క్వార్టర్స్ లో మాజీ హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా ఇచ్చామని ఈసారి స్పీకర్ చేతుల మీదుగా ఇచ్చామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ బద్రుద్దీన్ నాయకులు ఎస్ ఏ రహీం, మహేమోద్ నయీమ్, సలీం కరీం తదితరులు పాల్గొన్నారు.

## రాగిడి కోసం కుటుంబ సభ్యుల ప్రచారం



**మౌలాలి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలోని నాలుగవ డివిజన్ మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కాలనీ కార్పొరేటర్ ప్రభుదాస్ నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని , కుమారుడు రాగిడి వెంకట్ రియన్ రెడ్డి పాల్గొన్నారు. వివిధ పార్కులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వాకర్స్ తో మాట్లాడి కారు గుర్తుపై ఓటేసి మన అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రావిడి రజని కుమారుడు వెంకట్ రియన్ రెడ్డి, లక్ష్మారెడ్డి గెలుపు కోసం అవిశ్రాంతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. భర్త గెలుపు కోసం రాగిడి సతీమణి రజిని ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది.

## వాసు బాబుపై బిఆర్ఎస్ సస్పెన్షన్ ఎత్తివేత



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** జల్పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ వాసు బాబు పై గత మూడు నెలల క్రితం విధించిన సస్పెన్షన్ ఎత్తివేస్తూ మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు సబితా ఇంద్రా రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా వాసుబాబును ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సన్మానించారు. సోషల్ మీడియా వేదికగా పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడాలని అన్నారు. వచ్చే లోకసభ ఎన్నికలలో అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయానికి కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా వాసు బాబు మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు నడుచుకుంటానన్నారు. యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా నా వెన్నంటూ ఉండి అన్ని విధాలా సహకరించిన కే.సుభాష్ రెడ్డి డి. రమేష్ ముదిరాజ్, పచ్చ శ్రీనివాసరావుకు రాజేంద్రనగర్ మహేశ్వరం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అందరికీ మనస్ఫూర్తిగా వాసు బాబు ధన్యవాదాలు తెలిపారు.

# అబద్దాల కాంగ్రెస్ కు బుద్ధి చెప్పండి

- పటాన్ చెరులో బిఆర్ఎస్ ప్రచార రథాలను ప్రారంభించిన హరీష్ రావు
- సిద్ధిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ప్రజల సంక్షేమం బిఅర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమని, ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధి కోసం బిఅర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. బుదవారం పటాన్ చేరు మండలం (గణేష్ గడ్డ) గణేష్ దేవాలయంలో బిఅర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి పూజలు చేసి ఎన్నికల ప్రచార రథాలను ప్రారంబించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ దేవాలయంలో పూజలు చేసిన బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థులకు కలసి వస్తుందని తెలిపారు. ఇక్కడ పూజలు చేసిన పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గెలుపొందన్నారు. కేంద్రంలో గులాం గిరీ చేసే వాళ్ళు కావాలా ప్రజల కోసం పోరాటం చేసే ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి కావాలో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. నిరుపేదల కోసం 100 కోట్ల తన స్వంత నిధులతో పీవిఆర్ ట్రస్టును ఏర్పాటు చేయనున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు కలెక్టర్ గా అనేక రకాలుగా ప్రజలు సేవలు అందించారని తెలిపారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ సరిగా పనిచేస్తే దుబ్బాక ప్రజలు ఎందుకు తిరస్కరించారన్నారు. నిజాయితిగా ప్రజలకు సేవలు చేయాలనే సంకల్పం తో ఎంపీగా పోటీచేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ నుంచే ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తే అవలీలగా గెలిచామని తెలిపారు 2004 నుండి 2024 వరకు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పాల పొంగు లెక్క అయ్యిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని తెలిపారు.హామీలు అమలు చేయక ముఖం చాటేసిందని తెలిపారు. ప్రభుత్వం వచ్చి 125 రోజులు అయినా రుణమాఫీ చెయ్యలేదన్నారు. పదివేల రూపాయలు అక్కా చెల్లలకు చెల్లించాకే కాంగ్రెస్ ఓటు అడగాలని డిమాండ్ చేశారు. వృద్దులకు పింఛన్లు ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారని పేర్కొన్నారు. నిరుద్యోగ భృతి మీద రోజుకో మాట మాట్లాడుతున్నారని,భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని తెలిపారు.రైతులకు హామీలు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చడం లేదనీ పేర్కొన్నారు.అభయహస్తం అక్కరకు రాని హస్తం అయ్యిందని పేర్కొన్నారు.కెసిఆర్ కిట్టు బంద్ అయ్యింది. ప్రజల నుంచి తిట్లు వస్తున్నవని అన్నారు.కేసీఆర్ సిరిసిల్ల వెళ్లి వడ్లకు 500 బోనస్ ఇవ్వలేదని తెలిపారు.15 వేల బోనస్ ఇస్తా అన్నావు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో భాష, సంస్కారం లేదనీ పేర్కొన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారన్నారు. మొన్నటి ఎన్నికల్లో 38 ఓట్లు మహిపాల్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించారన్నారు. ఎంపీగా గెలిచి ఉమ్మడి మెదక్ కు సేవలు అందిస్తామన్నారు. అనంతరం ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో ఇక్కడ అధికారిగా పని చేసి, ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రుణపడి ఉంటానని తెలిపారు. ఎంపి టిక్కెట్ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించడం నా అదృష్టమని తెలిపారు. ఎంపీగా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చానన్నారు.పార్లమెంట్లో తెలంగాణ గళం వినిపిస్తానని తెలిపారు. యువత కు ఉపాధి కోసం కృషి చేస్తానని తెలిపారు. మెదక్ ప్రజల సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తాను. నన్ను ఒక్క సారి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నఖిలీ విత్తనాలపై ఉక్కు పాదం.. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్





**నారాయణపేట, అప్రల్ 10 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లాలో నఖిలీ విత్తనాలు, నాసిరకం ఎరువులు అమ్మే వారిపై ఉక్కు పాదం మోపుతామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట మండలం సింగారం గ్రామంలో పూజారి మల్లప్ప ఇంట్లో దాదాపు 16 బ్యాగులలో ఎనిమిది క్వింటాళ్ల నఖిలీ హైటీ కాటన్ విత్తనాలను టాస్క్ ఫోర్స్, లోకల్ పోలీసులు, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీగా నఖిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగింది. ఇవి కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా గుర్మత్కల్ తాలూకా మల్లాపూర్ గ్రామానికి చెందిన జాజాపురం నరసప్ప అనే వ్యక్తి నఖిలీ పత్తి విత్తనాలను రైచూర్లోని శక్తి నగర్ కు చెందిన బ్రహ్మయ్య కాటన్ మిల్ వద్ద తక్కువ రేటుకు దాదాపు తొమ్మిది క్వింటాళ్ల విత్తనాలను కొనుగోలు చేసి బొలెరో ఆటోలో తీసుకువచ్చి సింగారం గ్రామంలో తన మామ పూజారి మల్లప్ప ఇంట్లో నిల్వ చేయడం జరిగింది. అందులో నుండి ఒక క్వింటల్ నఖిలీ పత్తి విత్తనాలను ఉట్కూరు మండలం నిడుగుర్తికి చెందిన కురువ బుగ్గప్పకు అమ్మినాడు. నిన్న సాయంత్రం ఇట్టి విత్తనాలను నరసప్ప వేరే వ్యక్తులతో అమ్మడానికి ఇంటి వద్ద ఉండగా సంయుక్త దాడిలో నఖిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగింది. ఆ తర్వాత నిడుగుర్తి గ్రామానికి వెళ్లి కురువ బుగ్గప్ప వద్ద నుండి దాదాపు 85 కిలోల నఖిలీ విత్తనాలను స్వాధీనం చేసుకోని నేరస్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం నకిలీ విత్తనాలు 8 క్వింటాళ్ల 85 కిలోలు వాటి విలువ 8.85 లక్షలు ఉంటుందని ఎస్పీ గారు తెలిపారు. నఖిలీ విత్తనాలను పట్టుకోవడంలో బాగా పనిచేసిన పోలీసు, అగ్రికల్చర్ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## జగన్ పాలనలో.. దాడులు దవచన్యాలు దుర్మార్గాలు



### జనగళానికి ప్రతీకగా ప్రజాగళం పోరు

### పామర్రు తెలుగుదేశం అభ్యర్థి వర్ల కుమార్

**పామర్రు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** జగన్ రెడ్డి పాలనలో దగాపడ్డ ప్రతి ఒక్కరినీ చైతన్యపరుస్తా.పామర్రు గడ్డపై పసుపు జెండా ఎగరేసి తీరుతామని వర్ల కుమార్ రాజా సవాల్ విసిరారు.ఈ గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయడమే లక్ష్యంగా 'ప్రజాగళం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పామర్రు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వర్ల కుమార్ రాజా తెలిపారు. ఈ మేరకు ఐనంపూడిలో ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడు. దాడులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు తప్ప సాధించిన ప్రగతి ఏమీ లేదు. ధరల బాదుడు, పన్ను పోటు, ఛార్జీల మోతతో ప్రతి సామాన్యుడి కుటుంబంపై రూ.8 లక్షలకు పైగా భారం మోపాడు. బటన్ నొక్కుడు పేరుతో రూ.10 ఇచ్చి రూ.100 లాక్కుంటున్నాడు. బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని గాలికొదిలాడు. ఇసుక మాఫియా మట్టి మాఫియా లిక్కర్ వ్యాపారాలతో ప్రజా సంపదను లూటీ చేశాడు. గంజాయి, డ్రగ్స్ తో రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటికే కల్తీ మద్యం తాగించి వేలాది మంది ప్రాణాలు తీశాడు. ఇలాంటి అరాచక శక్తిని రాష్ట్రంలో కొనసాగిస్తే ప్రజల జీవితాలకు భద్రత ఉంటుందా అని ప్రజల్ని ప్రశ్నించారు. 100కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసిన దుర్మార్గుడు జగన్ రెడ్డి. అన్న క్యాంటీన్లతో చంద్రబాబు పేదల కడుపు నింపితే జగన్ రెడ్డి, అన్న క్యాంటీన్లు నాశనం చేసి పేదల కడుపుకొట్టాడు. ఇలాంటి వ్యక్తి పేదల్ని ఉద్ధరిస్తున్నట్లు చెప్పుకోవడానికి సిగ్గుపడాలని వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర మండల కార్యదర్శి ఈడే నాని పోలవరపు సుబ్రహ్మణ్యేశ్వర రావు గ్రామ కార్యదర్శి కాపవరపు పుల్లయ్య బొప్పన భరత్ దోమతోటి యకబు నంబూరి వెంకటస్వామి రుంజల శివ నాగేంద్ర నగేష్ మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాకరేపుతున్న మన్యం రాజకీయాలు..

## తిరగబడేందుకు సిద్ధమవుతున్న గిరిజనులు..?



**ఎటపాక, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మన్యంలో రాజకీయాలు కాకరేపుతున్నాయి. చీమ చిటిక్కుమన్నా ఆ నాయకుడికి తెలియాల్సిందే. ఇన్ని రోజులు తను చెప్పిందే వేదం. తన మాటే శాసనం అన్నట్లుగా ఓ పార్టీకి చెందిన నాయకుడు హవానే రంపచోడవరం నియోజకవర్గంలో నడిచింది. ఈసారి మాత్రం అధికారం కోల్పోతే ఆ నాయకుడికి తిప్పలు తప్పేలా లేవని ఈ నియోజకవర్గంలో గుసగుసలు బలంగా వినబడుతున్నాయి. ఒక ముక్కలో చెప్పాలంటే ఏజెన్సీలో ఏమి జరిగినా దానికి కర్త, క్రియా, కర్మ, అన్ని తానే. ఇదంతా అధికారం ఉందన్న మదంతో ఇన్ని రోజులు చెలరేగిపోయాడనే చెప్పవచ్చు. ఈ మధ్యకాలంలో ఆ నాయకుడి పై ఈ వ్యతిరేకత పెరిగింది. ప్రభుత్వం గిరిజనులకు అన్యాయం చేసిందని పోలవరం నిర్వాసితుల సమస్యలను గాలికి వదిలేసిందని మీరు ఈ ఐదేళ్ల, పాలనలో ఏమి అభివృద్ధి చేశారని దళిత డ్రైవర్ హత్య కేసులో నిందితులుగా ఉన్నాడని ఆ నాయకుడు పై తిరుగుబాటుకు ప్రజలు గుర్రుగా ఉన్నారు. తన కనసన్నలోనే ఆ పార్టీ కార్యకర్త ప్రజాప్రతినిధి నడవాలానేది ఆ నాయకుడు నైజం. వార్డు సభ్యుల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి వరకు ప్రజాప్రతినిధులను ఎవరిని నిలబెట్టాలనా ఆయన, జెండా ఉపాల్సిందే. ఎవరు గెలిచినా పాలనంతా ఆ నాయకుడు కొనసన్నలోనే జరగాల్సిందే. దందాలు చేసుకుంటూ ఎవరైనా ఎదురు తిరిగి ప్రశ్నిస్తే అనుచరులతో బెదిరింపులుతో సరిపెట్టడం, ఆ నాయకుడికి ఉన్న విద్య. ఈ విలీన మండలాల్లో కూడా ఇన్ని రోజులు అధికారుల సైతం ఆ నాయకుడు చెప్పింది వేధం అన్నట్లుగా పనిచేశారని విమర్శలు వినపడుతున్నాయి. ఆ నాయకుడు అక్రమాలు అన్నీ తెలిసిన అధికారులు మాత్రం పట్టించుకోరు. అ నాయకుడు అమాయక గిరిజనలను తన బానిసలుగా చేసుకొని ఇష్టా రాజ్యాంగా ఇన్ని రోజులు చలరేగి పోయాడు. ఏజెన్సీ ప్రాంతాన్ని అక్రమాలకు అడ్డాగా పెట్టుకున్నాడనేది ప్రజల్లో ఉన్న మాట. ఎవరన్నా ఎదురు తిరిగితే బెదిరింపులు గురిచేస్తారని పలువురు బహిరంగంగానే చెబుతున్నారు. ఇప్పుడు ఆ నాయకుడు అభ్యర్థుల గెలుపు కోసం ముప్పతిప్పలు పడుతున్నారని చెప్పవచ్చు. ఆ నాయకుడు కొన్ని వ్యవస్థలను తమ ఆదినంలోకి తీసుకొని న్యాయమైన విషయాలలో కూడా బాధితులకు అన్యాయం చేశారని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఓ పార్టీ నాయకులు పార్టీ మారేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రూపు రాజకీయాలు కారణమా? ఎలాగో ఆ నాయకుడు కి వ్యతిరేకత పెరిగింది గెలవము అన్న ధిమాన? అధికారం కోల్పోతాం అన్న అనుమానమా? అనేది త్వరలో తెలియనున్నది.



**చిలుకానగర్ బిఆర్ఎస్ నాయకులు ఈరెల్లి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు తోటకూర జంగయ్య యాదవ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని పుట్టినరోజు సందర్భంగా ఈరెల్లి కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.**

*-ఉప్పల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

## కాంగ్రెస్ పాలనలో రంజాన్ కిట్టేది..?

### బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు షేక్ గౌస్ ఉద్దీన్



**కారేపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మార్పు రావాలి మార్పు కావాలని అంటే ఇదేనా పవిత్ర రంజాన్ మాసంలో మౌజన్, ఇమామ్ గార్ల గౌరవ వేతనం ఏమాయే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలకు ఒరిగింది ఏమిటి. పండుగలు పర్వ దినోత్సవాలలో నిరుపేద ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందేమిటి, ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం రంజాన్ కిట్లను ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా ముస్లిం సోదరులకు రంజాన్ కిట్స్ పంపిణీ చేశారు. మరి మీరు సీఎం ఎందుకు పంపిణీకి శ్రీకారం చుట్టలేదు. ఒకవేళ ఎన్నికల కోడ్ వస్తే ముందస్తుగానే ముస్లిం ప్రజానీక%శీ%పై ప్రేమ ఎందుకు కలగలేదు ఏదైనా అంటే ఎన్నికల కోడ్ సాకుతో కాలయాపనలో కాంగ్రెస్ నేతలు మనసులో లేని కౌగిలించుకుంటే వస్తదా, అనే సామెత వలె సాకులు చూపుతూ పబ్బం గడుపుకుంటున్న కాంగ్రెస్ నేతలు.

## నేటి నుండి కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు



**కారేపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోనే ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో గల శ్రీ కోటమ్మమైసమ్మ తల్లి ఆలయంలో బుధవారం నుండి మూడు రోజులపాటు పవిత్ర బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ డా. పార్స పట్టాభిరామారావు, ఈవో వేణుగో పాలచార్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం ఆరు గంటల నుండి మంగళ వాయిద్యాలతో కార్యక్రమాలకు అంకురార్పణ చేయనున్నారు.

## సాయి సంజీవ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

### కౌన్సిలర్ హరి బాబు



**కీసర, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపల్ పరిధి సాయి సంజీవ నగర్ కాలనీలోనీ రోడ్ నెంబర్ 3 లో ఉన్న కాలనీ కమ్యూనిటీ హాల్ ని శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా బుధవారం 18వ వార్డు కౌన్సిలర్ హరిబాబు హాజరై ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థల దాత శ్యాం ప్రసాద్ తివారి మాజీ వార్డు సభ్యులు సిహెచ్ సాయినాథ్ గౌడ్ దాతలు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.1.8 లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ ఎన్.విజయ్ జనరల్ సెక్రెటరీ కె.ధనుంజయ, కమిటీ సభ్యులు, స్థానిక కాలనీల ప్రజలందరితో కలిసి కమ్యూనిటీ హాలు ప్రారంభించారు.



వైరా నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేర్ మజీద్ పాషా ఆధ్వర్యంలో పేరుపల్లి, భాగ్యనగర్ (ఇస్లాం నగర్) లో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ సందర్భంగా రంజాన్ తోఫా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జ్యోతిర్మయి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ షరీఫ్ పాషా ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

*-కారేపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

## ఆహారంలో మిల్లెట్స్ ని భాగం చేసుకోవాలి



**విశాఖపట్నం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మనం తీసుకునే ఆహారంలో మిల్లెట్స్ ని భాగం చేసుకోవాలని విశాఖకు చెందిన ప్రముఖ చిత్రకారుడు మొకా విజయకుమార్ కోరారు. గత ఏడాది కాలంగా ఆయన మిల్లెట్స్ ను ఉపయోగించి విభిన్న సందర్భాలను పురస్కరించుకొని వందలాది చిత్రాలను తీర్చిదిద్దారు. దీంట్లో భాగంగా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన ముస్లింలు పవిత్రంగా భావించే మక్కా మసీదు రూపాన్ని కేవలం చిరుధాన్యాలను ఉపయోగించి చక్కగా తీర్చిదిద్దారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలను ఈ చిత్రంతో ఆయన అందజేశారు. అనేక పోషకాలను కలిగి ఉన్న మిల్లెట్స్ ను భుజించడం వలన మానవులు ఆరోగ్యవంతంగా దృఢంగా జీవితం సాగించగలరని దీని గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం జరపడానికి వీలుగా తాను మిల్లెట్స్ తో విభిన్న కళారూపాలను తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## శోభాయమానంగా నూతన సంవత్సర వేడుకలు

### భక్తి శ్రద్ధలతో పంచాంగ శ్రవణం



**బాలాపూర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తెలుగు నూతన శ్రీ క్రోధి సంవత్సర వేడుకలు మీర్పేట దీన్ దయాళ్ నగర్ లోని శ్రీశ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం నిర్మాణ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో శోభాయమానంగా జరిగాయి. వేద పండితుల పంచాంగ పఠనం, భక్తుల పంచాంగ శ్రవణం తర్వాత నూతన పంచాంగాలు వితరణ చేశారు. వేద పండితులు వెంకటరమణ శర్మ ను దేవస్థాన ట్రస్ట్ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమం ఆద్యంతం కనుల పండువగా జరుగగా ఉగాది పచ్చడి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మెన్, అధ్యక్షులు కోశాధికారి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు, డైరక్టర్లు, దేవాలయ నిర్మాణ దాతలు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సభ్యులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## వల్లమల్ల మారయ్యకు కాంగ్రెస్ నివాళులు



**వలిగొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం వేములకొండ గ్రామానికి చెందిన వల్లమల్ల మారయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మరణించడంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పా ర్థిక దేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. మృతుడు మారయ్య అతనికి తెలివి వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలియజేసే వారని గ్రామ కాంగ్రెస్ నాయకులు అతని సేవలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం కో ఆప్షన్ నెంబర్ ఎస్కే రసూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల స్థానిక ఎంపిటిసి సామరాంరెడ్డి మాజీ ఎంపీటీసీ ఆకుల లలిత మల్లేష్ మాజీ సర్పంచ్ ఎలగందుల కృష్ణమూర్తి మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్తయ్య గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజమూరు శ్రీను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు మాడుగుల బిక్షపతి జంగం రాములు ఏర్వ కృష్ణ బందా రవు ధనంజయ పట్టాటి జగన్ తదితరులు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపెల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ మద్దెల మంజుల ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను తన సొంత సహకారంతో అందజేసారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

*-వలిగొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

# పట్నం సునీతా రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

### కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన నేతలు



**ఉప్పల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పలువురు పిలుపునిచ్చారు. మల్కాజిగిరి లో సీఎం రేవంత్ రెడ్డి గతంలో గెలిచిన విషయాన్ని గుర్తు చేశారు. బుధవారం చర్లపల్లి డివిజన్, చక్రిపురంలో ఉప్పల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కార్పొరేటర్లు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, ఎన్నికల కోఆర్డినేటర్ సిద్దేశ్వర్ ఇచ్చేసి మాట్లాడారు. పార్టీ అభ్యర్థి సునీత రెడ్డి ప్రచారానికి వచ్చిన సమయంలో నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉండాలన్నారు. అభ్యర్థి ఉన్నా లేకున్నప్పటికీ నియోజకవర్గంలో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్లపల్లి కాప్రా కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి బొంతు శ్రీదేవి మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి పావని రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాఘవ రెడ్డి అంజి రెడ్డి సీత రామ్ రెడ్డి కృష్ణ రెడ్డి ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారం అరుణ్ జలగం వెంకటేష్ ,మాజీ కౌన్సిలర్ రాజేందర్ పత్తి కుమార్ మల్లాపూర్ నాచారం కాప్రా, హెచ్ బి కాలనీ, ఏ.ఎస్.రావు నగర్ చెర్లపల్లి డివిజన్ అధ్యక్షులు ప్రసాద్ అంజయ్య సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, సాయి ,శ్రీకాంత్ గౌడ్ నాగ శేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ది సీను, యాదగిరి హేఛ్ ర్ మోహన్ గారు, పోచయ్య పెద్ది నాగరాజ్ బెల్లం సీను, భూపాల్ రెడ్డి ,సుదర్శన్, అజీజ్, గోపాల్ యాదవ్ నరేందర్ మల్లికార్జున్ వంశీ, వెంకట్ ప్రభు గౌడ్, నాగిళ్ల బాలరెడ్డి బత్తుల శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, విట్టల్ నాయక్ లింగం శివ, హిర లాల్ నూతలకంటి రాజు మహేష్ యాదవ్ నెమలికొండ సునీల్ రెడ్డి రేవంత్ వర్మ, పూర్ణ రాకేష్ సాయి ,ప్రవీణ్ పాల్గొన్నారు.

# కాపులకు పెద్ద పీట వేసిన వైసిపి

### వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్.బొత్స ఝాన్సీ లక్ష్మి



**విశాఖపట్నం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి కాపులకు పెద్ద పీట వేశారని వైస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్.బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు. బుధవారం నార్త్ నియోజకవర్గం పరిధిలోని ఒక హెూటల్ లో కాపుల ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చాలసిందిగా గతంలో తాను లోక్ సభలో లేవనెత్తిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఎంపీ గా తాను ఎన్నికైతే విశాఖ ప్రజల అభివృద్ధికి నిత్యం పాటుపడతనని అన్నారు.విశాఖ ఉత్తర వైస్సార్సీపీ అభ్యర్థి కే కే రాజు మాట్లాడుతూ విశాఖ నార్త్ నియోజకవర్గం లో 1400 కోట్లతో ఇన్ అర్బీట్ మాల్, రహేజా వంటి సంస్థల పెట్టుబడులు ఈ అయిదేళ్లలో వచ్చాయన్నారు. ఉత్తరాంధ్ర కు అన్యాయం చేసింది చంద్రబాబు అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని ఐతే పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయాన్నారు. ఝాన్సీ లక్ష్మిని ఎంపీగా గెలిపిస్తే ఆమె అనుభవంతో విశాఖను అభివృద్ధి చేస్తారన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైతే అందుబాటులో ఉండి నిబద్ధతతో పనిచేస్తానని అన్నారు. వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు. టీ.చంద్రమౌలేశ్వర రావు,బి ఎన్ మూర్తి,రాధాకృష్ణ లంక భాస్కర్ రావు,జనపు రెడ్డి సత్య రావు వైస్సార్సీపీ జి వి ఎం సీ ఫ్లోర్ లీడర్ బానాలా శ్రీనివాస రావు ఉష శ్రీ (కార్పొరేటర్) సేనా పతీ అప్పారావు రవీంద్రనాథ్ ఠాగూర్, మూర్తి కార్పొరేటర్ శేషు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాపుల అభివృద్ధికి పనిచేస్తున్న కాపు కుల ప్రతినిధులను బొత్స ఝాన్సీ లక్ష్మి, కేకే రాజు సన్మానించారు.

# చిరస్మ రణీయుడు మహ్మద్ రజబ్ అలీ



### రజబ్ అలీ వర్ధంతి సభలో భాగం హేమంతరావు

**ఖమ్మం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** సుదీర్ఘ కాలం శాసనసభ్యునిగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన మహ్మద్ రజబ్ అలీ చిరస్మరణీయుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటయోధునిగా, కమ్యూనిస్టుపార్టీ నాయకునిగా రజబ్ అలీ ప్రజల హృదయాలలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. మహ్మద్ రజబ్ అలీ 28వ వర్ధంతి సందర్భంగా ఖమ్మం గిరిప్రసాద్భవన్ లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రజబ్ అలీ తొలినాళ్ళల్లో ఉర్దు తెలుగు అనువాదకునిగా పనిచేశారని, తెలంగాణలో నాటి ప్రత్యేక పరిస్థితులను చూసి కమ్యూనిస్టు పార్టీలో చేరారన్నారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఆంధ్ర మహాసభ రైతాంగ ఉద్యమంలో, బండిపట్టాల ఉద్యమంలోను చురుకుగా పాల్గొన్నారని హేమంతరావు తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాట కాలంలో మూడున్నర సంవత్సరాల పాటు రజర్అలీ జైల్ జీవితం గడిపారని, ఖమ్మం నియోజకవర్గం నుండి రెండు సార్లు సుజాతనగర్ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు శాసనసభకు ఎన్నికయ్యారన్నారు. చట్టసభలలో పేదల వాణి వినిపించి ప్రజల మనిషిగా పేరొందన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన పలు ప్రజా ఉద్యమాలకు రజబ్ అలీ నాయకత్వం వహించారని గణేశ్వరం, వినోభానగర్ తదితర చోట్ల చారిత్రిక భూ పోరాటాలకు నాయకత్వం వహించి వందలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారన్నారు. ముఖ్యంగా గిరిజన సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషి వెలకట్ట లేనిదని గిరిజనులు ఆయనను ముద్దుగా లంబాడోళ్ళ రాందాసుగా పిలుచుకునే వారని హేమంతరావు గుర్తుచేశారు. పాలకుల, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడమే రజబ్ అలీకి మనమిచ్చే నివాళీ అన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా కార్యవర్గసభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి యర్రాబాబు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, మేకలశ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మినారాయణ, ఇటికాల రామకృష్ణ, యనాలి సాంబశివారెడ్డి, ఏనుగాంధీ, బోడా వీరన్న, ఎస్.కె. సైదా నాయకులు మేకల రవి, జ్వాల నర్సింహారావు, ఎస్.కె.చానా తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో... సంప్ హౌస్ నిర్మించి భగీరథ నీటిని అందించండి

### ఎడవల్లి గ్రామంలో పర్యటించిన కలెక్టర్



**నారాయణపేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్రంలోని ఎడవెల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఎడవెల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ పంచాయితీ కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామ పెద్దలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తమ గ్రామంలో బోర్లల్లో నీళ్లు ఇంకిపోతున్నాయని, నీటి సమస్య తీవ్రమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ గ్రామ చెరువు వద్ద రెండు రోజుల్లో కొత్తగా బోరు వేయించీ ఆ నీటిని గ్రామంలోని ఓ హెచ్ ఆర్ ట్యాంక్ కు పంపింగ్ చేసి ఇంటింటికి నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అయితే గ్రామంలో కొంత మంది మోటార్లు పెట్టి నీటిని పట్టుకుంటున్నారని, దానివల్ల మిగతా నివాసాల కు నీటి సరఫరా జరగడం లేదని, ఇకపై మోటార్లు పెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇదిలాఉండగా తమ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, కాచ్ వార్ గ్రామం వద్ద ఒక సంప్ హౌస్ ను నిర్మించి, అక్కడి నుంచి మిషన్ భగీరథ నీటిని గ్రామానికి సరఫరా చేయాలని గ్రామ పెద్దలు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ విషయంపై కలెక్టర్ మిషన్ భగీరథ అధికారులతో అక్కడికక్కడే చర్చించి వారం రోజుల్లో సంప్ హౌస్ ను నిర్మించి అక్కడి నుంచి గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహశీల్దార్, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## ఆశన్ పల్లిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**నారాయణపేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని దామరగిద్ద ఎస్సై వసంత తెలిపారు. దామరగిద్ద మండలంలోని సమస్యత్మక గ్రామాలైన ఆశన్ పల్లి, చాకలోని పల్లి గ్రామాలలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు ఎలాంటి ఎవరి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి కేంద్ర సాయిధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, దామరగిద్ద పోలీసులు పాల్గొన్నారు.

## చెరువు ప్రహరీ గోడకు ప్రమాద ఘంటికలు

### మరమ్మత్తులను చేపట్టాలన్న హనుమాన్ భక్తులు



**తూప్రాన్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువుకు ఆనుకుని లోపలి భాగానికి వేసిన కాంపౌండ్ వాల్ నాణ్యత లోపించింది. దీనికి ఇనుప సలాక సిమెంట్ సరైన పద్ధతిలో వేయకుండా నాసిరకంగా వేయడం వలన కాంపౌండ్ వాల్ పూర్తిగా విచ్ఛిన్నమై శిథిలావస్థకు చేరింది. ఆంజనేయ స్వామి దేవాలయానికి విచ్చేస్తున్న మాలధారణ స్వాములు స్నానాలు ఆచరించే స్థలము ప్రమాదకరంగా ఉండడం వలన తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవలసిన పరిస్థితి ఏర్పడింది. మాలధారణలో ఉన్న భక్తులు హనుమాన్ దేవాలయ పరిధిలో ఉండడం ఆనవాయితీ. హనుమాన్ స్వాములు స్నానాలు చేస్తుండగా జారిపడే అవకాశాలు ఉన్నాయని భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని విచ్ఛిన్నమైన ఆ ప్రహరీ గోడకు మరమ్మత్తులను చేపట్టాలని హనుమాన్ మాలధారణ వేసిన భక్తులు వారి ఆవేదన వ్యక్తపరిచారు.

## మానవయ్య విలువలకు నిలువుటద్దం రామాయణం

### సంస్కృత పండితులు డా. దివి హయగ్రీవా చార్యులు



**నంద్యాల, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తి తాను సమాజంలో ఎలా నడుచుకోవాలో తాను ఆచరించి చూపిన ఆదర్శమూర్తి కాబట్టే సర్వమానవాళికి శ్రీరాముడు ఆరాధ్య దైవం అయ్యాడని ప్రముఖ వ్యాఖ్యాత సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణం, ఎస్ బిఐ కాలనీలోని శ్రీ రామాలయం నందు ఏర్పాటు చేసిన శ్రీమద్రామాయణ ప్రవచన సప్తాహ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వారు శ్రీరామనవమి విశిష్టత గురించి ప్రవచించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి మానవీయ విలువలను కాపాడుకోవాలంటే శ్రీమద్రామాయణం తప్పకుండా చదువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు జి.రామకృష్ణా రెడ్డి, అధ్యక్షులు కాకర్ల రామిరెడ్డి, ఉపాధ్యక్షులు మారం వెంకట శేషయ్య, కాకర్ల గంగాధర చౌదరి, కార్యదర్శి మండ్ల వెంకట్రామి రెడ్డి, అర్చకులు ఇంద్రగంటి భార్గవ రామశర్మ, సహా కార్యదర్శులు మారం శ్రీనివాసులు, గాండ్ల శివదుర్గాప్రసాద్, కోశాధికారి సుబ్బన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ గెలుపు ఖాయం

### మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



**భువనగిరి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డి భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేశ్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డితో కలసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూర అనురాధ మాజీ జడ్పీటిసి మందడి రామకృష్ణ రెడ్డి మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదగిరి గంగుల శ్రీనివాస్ యాదవ్ వైస్ ఎంపిపి మహేందర్ రెడ్డి నాయకులు కొలుకొండ రాములు యమ్.డి బురాన్ మన్నె శ్రీధర్ మహేందర్ రెడ్డి తోటకూర బీరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఒక్కనాడైనా బొట్టు పెట్టని ఈటెల.. హిందుత్వం కోసం గొప్పలు చెబుతున్నాడు

- ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ మంచినీటి మీద పెట్టండి
- కాంగ్రెస్ లో రాహుల్, రేవంత్ ది చెరోదారి
- ఉమ్మడి ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ సన్నాహక సమావేశం
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మేడిపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఉమ్మడి ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మేయర్లు జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ బి.ఆర్.ఎస్.అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం, ఘట్కేసర్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ ఉగాది పచ్చడిలో ఉన్న ఆరు రుచుల మాదిరి జీవితంలో కూడా అన్నీ ఉంటాయి. స్వలాభం కోసం కొంత మంది నాయకులు ఇతర పార్టీలకు వెళ్లినా మన పార్టీకి ఎలాంటి నష్టం లేదు. ప్రజలు ఇచ్చిన ప్రధాన ప్రతిపక్షం భాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, 420 హామీలిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కింది. రైతులకిచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ఆడబిడ్డల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఇప్పటికీ అమలు కాలేదు. రుణమాఫీకి దిక్కులేదు. ఒక ముఖ్యమంత్రి మాట్లాడే మాటలు రేవంత్ రెడ్డి మాట్లాడటం లేదు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రి గా ఉండాలని కోరుకుంటున్నాను. నీ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు. ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ మంచినీళ్ల మీద పెట్టని అన్నారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్ని రద్దు చేశారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నా పెద్దన్న అంటాడు. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే, లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటాడు. కాంగ్రెస్ లో రాహుల్, రేవంత్ రెండు నాలుకలు. ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతాడు. ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి నేను విసిరిన ఛాలెంజ్



పట్ల సప్పుడు లేదు. ప్రజలందరూ ఆలోచించాలి. ఎవరు సంక్షేమ పథకాలు అందించారో వారికి ఓటు వేయండి. పదేళ్ల దేశాన్ని నడిపిన మోదీ తెలంగాణకు రూపాయి ఇచ్చింది లేదు, తెలంగాణాలో రుణమాఫీ చేసింది లేదు. ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండడు. హుజురాబాద్ వెళ్ళిపోతాడు. లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలి, రాముడిని మొక్కుదాం బీజేపీని తొక్కుదాం. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని తన్ని, తరిమేద్దం. సీఎం గుంపు మేస్త్రి అయితే ప్రధాని తాపీ మేస్త్రి. ఇద్దరు కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారు. బీజేపీకి ప్రేమ ఉంటే భద్రాచలం రాముడికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలదు. అయోధ్యలో ఉన్నది రాముడే, భద్రాచలంలో ఉన్నది కూడా రాముడే..బీజేపీ మతోన్మాదాన్ని అరికట్టాలి. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడిని గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి మాల్లారెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్లో రాగిడి లక్ష్మారెడ్డికి భారీ మెజారిటీ ఖాయం..20 ఏళ్లుగా ప్రజా సేవలో ఉన్న వ్యక్తి రాగిడి. బి.ఆర్.ఎస్. ను రెండు జాతీయ పార్టీలు కలిసినా ఏమి చేయలేవు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత మోసం చేస్తుందని ప్రజలు ఉహించలేదు. నాలుగు నెలల్లోనే ప్రజలకు అర్ధమైంది. తెలంగాణా అభివృద్ధి పథకాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసింది. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ కూడా తెలంగాణా ప్రజలకు చేసిందేమీ లేదు. ప్రజలందరూ బి.ఆర్.ఎస్. కు ఓటు వేయాలని పిలుపు నిచ్చారు. మల్కాజిగిరి బి.ఆర్.ఎస్. పార్లమెంట్ అభ్యర్థి రాగిడి మాట్లాడుతూ...నన్ను నమ్మి మల్కాజిగిరి టికెట్ కేటాయించిన కేసీఆర్ కు ధన్యవాదాలు. తెలంగాణా అన్ని రకాలుగా అభివృద్ధి సాధించిందంటే పదేళ్ల కేసీఆర్ పాలనలోనే, బీజేపీ, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్ లో ఉన్నారని ప్రజలు గమనించాలి. రాబోయే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... హుజురాబాద్ లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుంది. 20 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి హుజురాబాద్ ను అభివృద్ధి చేసింది లేదు. ఒక్కరోజు కూడా బొట్టు పెట్టని ఈటల నేడు హిందుత్వం గురించి మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన కేసీఆర్, కేటీఆర్ వెంట్రుక కూడా పీకలేరన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



**వలిగొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సుంకిశాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు శివయ్య గౌడ్ ఆధ్వర్యంలో బీఆరెస్ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ,ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి,మాజీ సర్పంచ్ పోలెపల్లి స్వామి,ఎండోమెంట్ డైరెక్టర్ బాలకృష్ణ,మాజీ పాల సంఘం చైర్మెన్ రాచమల్ల శంకరయ్య, పాల సంఘం చైర్మన్ పరమేష్,ఈతాప రాములు,పోలేపల్లి వీరాస్వామి, బొక్క బుచ్చిరెడ్డి మరియు 200మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

### కేసు నమోదు చేసిన పోలీసులు



**పెబ్బేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** బైక్ అదుపుతప్పి కరెంట్ స్తంభాన్ని ఢీ కొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ప్రమాదం పెబ్బేరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి కథనం ప్రకారం గద్వాల జిల్లా ఐజ మండలం పులికల్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్(25) వనపర్తి లో తన ఫ్రెండు బర్త్ డే ఫంక్షన్ ముగించుకొని బైక్ పై వస్తుండగా పెబ్బేరు శివారులోని ఆంజనేయస్వామి టెంపుల్ సమీపంలో మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో అతివేగంగా జాగ్రత్తగా నడుపుతూ కరెంటు స్తంభానికి గుద్దగా తలకు బలమైన రక్త గాయాలు తగిలి అక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి తండ్రి తెలుగు ఈరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రశాంతంగా రంజాన్ పండగ



**మేడిపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** రంజాన్ పర్వదినం (ఈద్ ఉల్ ఫితర్) సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముస్లిం ప్రజానీకానికి పిఎంసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షల మాసం క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, క్షమ, దయ, ఉపకారం, సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. పవిత్ర ఖురాన్ అవతరించిన మాసంలో ముస్లింలు ఉపవాసాలు ఉంటూ ఆధ్యాత్మిక చింతనతో ప్రత్యేక ప్రార్ధనలు, దానధర్మాలు చేస్తుంటారన్నారు. తెలంగాణ సమాజం “గంగా, జమున, తహజీబ్” మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ముస్లింలు తమ ఉపవాస దీక్షలు విరమించి భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని కోరారు.

## పాలకుర్తిలో వాహన తనిఖీలు



**పాలకుర్తి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఈ సి ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల తో సాయంత్రం 4గంటల నుండి 6గంటల వరకు పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సిఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్ పోలీస్ సిబ్బంది అలాగే సిఆర్పిఎఫ్ బలగాలతో పలు వాహనాలను తనిఖీలు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ"వాహనదారులు వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేస్తామని అన్నారు ఈ వాహనాల తనిఖీలలో భాగంగా నెంబర్ ప్లేట్స్ లేని ఐదు ట్రాక్టర్లను,ఒక కార్, రెండు బైక్స్ లను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## నామినేషన్ల ప్రక్రియకు సహకరించండి

### తిరుపతి రిటర్నింగ్ అధికారి అదితి సింగ్



**తిరుపతి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** సార్వత్రిక ఎన్నికలు 2024 లో భాగంగా జరగనున్న నామినేషన్ల ప్రక్రియకు అందరూ సహకరించాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. నామినేషన్ల ప్రక్రియపై నగరపాలక సంస్థ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. నామినేషన్ల వేయనున్న అభ్యర్థులు నిబంధనల మేరకు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. 6,7,8 ఫామ్స్ ఈ నెల 15 వ తేదీ వరకు గడువు ఉందన్నారు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో రేణిగుంట వద్ద గల గోడౌన్ నందు ఈవిఎంల రాండమైజేషన్ చేస్తామని పూర్తైన వాటిని ఎప్పటికప్పుడు స్ట్రాంగ్ రూమ్ కు తరలించడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రక్రియకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులు రావాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ రిటర్నింగ్ కార్యాలయం, అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.అందరి అనుమానాలు నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చేస్తున్న ఈ కార్యక్రమాల్లో అందరూ సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ నారాయణ రెడ్డి, డి.టి. జీవన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గర్భాధారణ రక్తపోటుతో అప్రమత్తం

### ప్రసూతి వైద్య నిపుణులు డా.కే.స్వాతి



**తాండూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** గర్భధారణ రక్తపోటుతో గర్భిణీ స్త్రీలు అప్రమత్తంగా ఉండాలని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కే. స్వాతి గర్భిణీ స్త్రీలకు సూచించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి వైద్య నిపుణులు గర్భిణీ స్త్రీలకు సుఖ ప్రసవాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మూర్తి ఆధ్వర్యంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రసూతి వైద్య నిపుణులు గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వెల్లడించారు. గర్భధారణ రక్తపోటు లక్షణాలు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు కాళ్ళ వాపులు రావడం, వాపులు తగ్గకపోవడం, ఒళ్లంతా వాపులు, నిరంతరం తలనొప్పిగా ఉండడం, వాంతులు రావడం, వికారంగా ఉండడం, ఆకస్మికంగా బరువు పెరగడం, ఛాతిలో మంట, కళ్ళు చీకటిగా అనిపించడం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించి డాక్టర్లు సూచించిన సూచనల ప్రకారం రక్తపోటు పరీక్షలు చేయించుకుని వైద్య సేవలు పొంది ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పైన సూచించిన లక్షణాలను నిర్లక్ష్యం చేస్తే మాత్రం అధిక రక్తపోటుతో కిడ్నీ లివర్, ఫిట్స్ (పురిటి వాతం), మెదడులో నరాలు చిట్లడం, గుండెపై రక్తపోటు ప్రభావం చూపడం వంటి అనారోగ్య సమస్యలు రావడానికి మెండుగా ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రసవ సమయంలో తల్లి శిశువుకు ప్రమాదం సంభవించే అవకాశాలు అధికంగా ఉంటాయని సూచించారు. కావున మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవడం శ్రేష్టం అన్నారు. అదేవిధంగా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రసూతి వైద్య నిపుణులు సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. గర్భాధారణ రక్తపోటుకు కారణాలు పేర్కొన్నారు. ఊబకాయం, 20 సంవత్సరాల లోపు గర్భం దాల్చడం, 40 సంవత్సరాల అనంతరం గర్భం దాల్చడం, గర్భంలో కవుల పిల్లలు ఉండడం, మధుమేహ వ్యాధితో ఉండడం, మొదటిసారి గర్భం దాల్చినప్పుడు రక్తపోటు కలిగి ఉంటే, రెండవ సారీ గర్భం దాల్చినప్పుడు సైతం గర్భధారణ రక్తపోటు కావడానికి ఒక కారణం, అసాధారణ( ప్లాసెంటా) మాయ ఉండడం, వంశపారంపర్యంగా, మూత్రపిండాల అనారోగ్య సమస్య ఉన్నవారు తదితర కారణాలు తెలిపారు. చికిత్స రక్తపోటు అదుపులో ఉండడానికి మాత్రలు ఇవ్వడం, హెల్ప్ సిండ్రోమ్ ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య జాగ్రత్తలు అధిక బరువు పెరగకుండా చూసుకోవాలి. మధుమేహ వ్యాధితో ఉన్నవారు మధుమేహ వ్యాధిని అదుపులో ఉంచుకోవాలి. తగిన వ్యాయామం ప్రతిరోజు చేయాలి. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి 9 నెలల వరకు ప్రతి నెల డాక్టర్లను సంప్రదించడం ఉత్తమమని సూచించారు. 40 సంవత్సరాలు పైబడిన మహిళలు గర్భం దాల్చితే తప్పనిసరిగా ప్రసూతి వైద్య నిపుణులను ప్రతినెల సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్య నియమావళి పాటించి అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

## భద్రత పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు



### పారిశ్రామిక భద్రతపై జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష

**సంగారెడ్డి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** జిల్లాలోని పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వాడలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుదవారం కలక్టర్ చాంబర్ లో పారిశ్రామిక భద్రత పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా రసాయనిక పరిశ్రమల్లో రియక్టర్లు పేలి కార్మికులు చాని పోతున్నారని ఇక మీదట ఏ పరిశ్రమల్లో పేలుళ్ల జరుగరాదని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నప్పుడు ముందస్తుగా అల్లారం వచ్చే పరికరాలు ప్లాంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. పరిశ్రమలు నిర్లక్ష్యం వహిస్తే కార్మికులు కుటుంబాలు విఘత జీవులుగా మారుతున్నారని తెలిపారు. ప్రతి పరిశ్రమలో కార్మికుల సేఫ్టీ తప్పుని సరిగా పాటించాలన్నారు. రసాయనిక ప్రమాదాలపై అవగాహన కార్యమాలు చేపట్టాలని సంబధిత అధికారులకు సూచించారు. పరిశ్రమల ఇన్స్పెక్టర్ పొల్యూషన్ అధికారులు తరుచు తనిఖీలు చేపట్టాలని తెలిపారు. ప్రతి పరిశ్రమలో తనిఖీల లాక్ బుక్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్మికుల భద్రత సేఫ్టీ చేపట్టని పరిశ్రమలపై కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. గతంలో పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాలు వాటి వివరాలు, ఇక ముందు పరిశ్రమల్లో ప్రమాదాల నివారనకు చేపట్టే కార్యక్రమాల వివరాలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే పరిశ్రమలపై కఠిన చర్యలు చేపట్టాడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ పిసిబి అధికారి గిత పటాన్ చేరు ఇండస్ట్రియల్ అధికారి కుమార్ పాటాక్ ఎం ఎస్ ఎన్ మైలన్ లాబొరేటరీ ఆప్టిమాస్ ఫార్మా గ్లాండ్ ఫార్మా అన్ని డిపార్ట్ మెంట్ అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ను సన్మానిస్తున్న పార్టీ సీనియర్ నాయకుడు నర్సింగ్ యాదవ్ తదితరులు.

*-అంబర్ పేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

## ఘనంగా విద్యార్థుల వీడ్కోలు వేడుక



**ధర్మపురి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం కటికెనపల్లి, రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురుకంటి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాథమిక విద్య పూర్తి చేసుకొని ఉన్నత పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులు కేరింతలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూతి మల్లయ్య,నిమ్మల రేవతి,పొన్నం సంధ్య,సేవిక అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ రామడుగు భాగ్యలక్ష్మి, వివోఏ నేవూరి పుష్పలత, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీగా గెలిపిస్తే కేంద్రమంత్రిగా అయిన కిషన్ రెడ్డి

- ఐదేళ్ల కాలంలో సికింద్రాబాద్ కోసం చేసింది శూన్యం
- మంత్రి కోమటిరెడ్డి నాయకత్వంలో లక్ష మెజార్టీతో కిషన్ రెడ్డి ఓటమి ఖాయం
- రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోటం అనిల్ కుమార్



**బాగ్ అంబర్ పేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోటం అనిల్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇక్కడి నుండి లక్ష ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందన్నారు. ప్రస్తుత సికింద్రాబాద్ ఎంపీ, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని, ఆయన హాయంలోనియోజకవర్గంఅభివృద్ధిలోవెనుకంజలో పడిపోయింద న్నారు. భారీ సెక్యూరిటీ మధ్య ఉండే కిషన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను ఎప్పుడు కలవరని, వారి కష్ట సుఖాలను తెలుసుకోరని ఆయన మండిపడ్డారు. గడచిన ఐదేళ్లలో కిషన్ రెడ్డి పార్లమెంటు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇప్పించలేదని ఆయన ఆరోపించారు. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో ఆశీర్వదిస్తారని అనిల్ కుమార్ పేర్కొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**రామడుగు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో కిండర్ గార్డెన్ పూర్తి చేసుకున్న చిన్నారులకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం పట్టాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు ప్రైమరీ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి గ్రాడ్యుయేషన్ పట్టా ప్రధానం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం దొంగలకు రిమాండ్



**కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా అధిక ధరకు విక్రయించేందుకు దుర్శేడ్ లోని శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు కి తరలిస్తున్న కరీంనగర్ గోపాల్ పూర్ కి చెందిన రేషన్ డీలర్ అంజయ్య రైస్ మిల్లు యజమాని సంతోష్ రెడ్డి తరలించేందుకు ఉపయోగించిన ట్రాలీ డ్రైవర్ మధులపై మంగళవారం కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం విదితమే. కాగా దర్యాప్తులో ముగ్గురు అక్రమంగా 810 బ్యాగుల లేదా 504 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలించినట్లు నిర్ధారణ అయినందున బుధవారం ముగ్గురు నిందితులను కోర్టులో హాజరు పరచగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించగా కరీంనగర్ జైలుకు తరలించారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్



**మేడ్చల్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉదండపురం సత్యనారాయణ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజా సమస్యలను తీర్చే ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

### గంభీరావుపేట ఎస్ఐ రాంమోహన్



**గంభీరావుపేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని గంభీరావుపేట ఎస్ఐ రాంమోహన్ అన్నారు. బుధవారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రాంమోహన్ మాట్లాడుతూ ప్రజలు అనుమానిత వ్యక్తుల నుండి ఫోన్స్, సందేశాలకు స్పందించవద్దని, సైబర్ క్రైమ్ ల పై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు నమ్మదగిన సమాచారం ఉంటేనే 100 నెంబర్ డయల్ చేయాలన్నారు.మైనర్ లకు వాహనాలను ఇవ్వరాదని, నడపరాదని తెలిపారు. యువకులు ఎలాంటి కేసులలో జోక్యం చేసుకుంటే భవిష్యత్ లో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలకు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. విద్యా సంస్థల వద్ద గంజాయి క్రయ విక్రయాలపై ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం రవీందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి లక్ష్మయ్య, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పరశురాములు రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష



**పాలకుర్తి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలని జనగామ జిల్లా జాయింట్ కలెక్టర్, బి.రోహిత్ సింగ్ అన్నారు. బుధవారం పాలకుర్తి తాసిల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలతో వారు ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ గ్రామాలలో రాజకీయ పార్టీలు ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు సహకరించాలని వారు తెలిపారు. 85 సంవత్సరాల వయసు పైబడిన వయోజనులకు వారి ఇంటి వద్దనే బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తామని వారు అన్నారు. ఈనెల 22 తర్వాత అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే మే మూడవ తేదీ వరకు వారికి బ్యాలెట్ ఓటింగుకు అవకాశం ఉందని తెలిపారు. సభలు సమావేశాలు నిర్వహించుటకు గాను ముందస్తుగా సువిధలో 48 గంటల ముందు దరఖాస్తు చేసినట్లయితే పర్మిషన్ ఇస్తామని అన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఎన్నికలలో తమ విలువైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఇట్టి సమావేశంలో తాసిల్దార్ టి.వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరి భార్గవ్, గోనె మహేందర్, నల మాస రమేష్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, పాము శ్రీనివాస్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చిట్యాల సోమన్న, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దుంపల సంపత్ లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీలో చేరిన టిడిపి నేతలు



**చంద్రగిరి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీకి నేటి వరకు ప్రజాదరణ ఉండేది. కానీ, నేడు ప్రతిపక్ష పార్టీల ఆధరణ కూడా పెరిగింది. పాకాల మండలంలో టీడీపీ నుంచి వైఎస్ఆర్సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి.దీంతో టీడీపీకి కోలుకోలేని విధంగా భారీ షాక్ తగిలింది. ఉమ్మడి కూటమిలోని జనసేన నుంచి కూడా వైఎస్ఆర్సీపీలో చేరారు.పాకాల మండలం పెద్ద రామాపురం పంచాయతీ యనమల వారి పల్లికి చెందిన 14 కుటుంబాలు వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. వీరిలో టిడిపి మండల ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ అశోక్, జనసేన మండల వైస్ ప్రెసిడెంట్ నరేష్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంయుక్త ఆద్వర్యంలో వారికి కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో నాలుగు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధిని నాలుగున్నర సంవత్సరాల కాలంలో చేసి చూపామన్నారు. అంతే కాకుండా సంక్షేమం ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందజేశామన్నారు. పార్టీలో ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అటు ప్రజా సంక్షేమం, ఇటు అభివృద్ధితో సీఎం జగన్ జన రంజక పాలన కొనసాగించారని తెలియజేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవా తత్వానికి చంద్రగిరి ప్రజలు తప్పక వైఎస్ఆర్సీపీకి ఘన విజయం చేకూరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన 14 కుటుంబాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ప్రజా సంక్షేమం కోసం పరితపించే పార్టీ, నాయకుడు ఆధ్వర్యంలో పనిచేసేందుకు సంకల్పించామని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో ఉమ్మడి కూటమికి చెందిన టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు మునిరాజ, అనిల్, భాస్కర్, మునిరజా, వెంకట ముని, నవీన్, నరేష్, వంశీ, రఘునాధం, సిద్దయ్య, బాలకృష్ణ, ముత్తయ్య తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ మునీశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మునీర్, డివిజన్ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, సర్పంచ్ బాబు రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ శివ, పంచాయతీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో మహిళలకు అన్యాయం

- రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు
- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అన్నపూర్ణమ్మ



**తిరుపతి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో గత 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న నా కష్టాన్ని పార్టీ అధిష్టానం గుర్తించలేదని, 33 శాతం మహిళలకు రిజర్వేషన్ అంటూ ప్రసంగిస్తున్నారు తప్ప రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించక పోవడం బాధాకరమని, ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షులు షర్మిలకు విన్నవించుకున్న ఫలితం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఊరందురు గ్రామానికి చెందిన తాను రెండు దశాబ్దాలుగా ప్రజా సేవ చేస్తూ ప్రజలతో మమేకమై ముందుకెళ్తుంటే రానున్న ఎన్నికలకు సంబంధించి శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే స్థానాన్ని ఇతరులకు ఇవ్వడాన్ని ఖండిస్తూ ఏపీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జంగాలపల్లి అన్నపూర్ణమ్మ ఆవేద వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం మీడియా ముందు ఆమె కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో తన కష్టాన్ని గుర్తించిన సంఘటనలు ఉన్నాయన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఎస్ సి వి నాయుడు గెలుపులో తన పాత్ర ప్రధానమైనదన్నారు. కాంగ్రెస్. మహిళా రిజర్వేషన్ ను పాటించడంలో ముందుంటుందన్నారు. అలాంటిది తనకు ఎమ్మెల్యే సీటు ఇవ్వడంలో కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మించిపోయింది లేదని కాంగ్రెస్ అధిష్టానం తనకు సీటు ఇస్తే గెలిచి జాతీయ కాంగ్రెస్ కు గిఫ్టుగా ఇస్తానని ఆవేశంతో కూడిన వాగ్దానం చేశారు.



రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరుల ప్రార్థనలు దృష్ట్యా పాలకుర్తి, దేవరుప్పుల కొడకండ్ల మండలాలో ఆయా గ్రామాల్లో మజీద్, ఈద్గా లను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, తగు సూచనలు, సలహాలను అందించిన సిఐ మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎస్ఐ సాయి ప్రసన్న కుమార్, యాకూబ్ హుస్సేన్, సదర్, మౌలానా, మజీద్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

*-పాలకుర్తి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

## కొత్తపల్లి వాసికి డాక్టరేట్ ప్రధానం

### శివసేన రాష్ట్ర అధికార ప్రతినిధి డా.గౌటి గణేష్



**గంభీరావుపేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌటి గణేష్ కు డాక్టరేట్ లభించింది.గాడ్ సన్ హెూలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడెమీ ఆధ్వర్యంలో ప్రముఖ సామాజిక సేవకుడు రాజకీయ నాయకుడు ఉద్యమ కారుడు శివసేన పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు రాష్ట్ర అధికార ప్రతినిధి పలు రంగాలలో విశిష్ట సేవలు అందించారు. కొవిడ్ సమయంలో ఆయన సేవా కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా చేస్తు పలువురి మన్ననలు పొందినటువంటి గౌటి గణేష్ .సిరిసిల్ల నియోజవర్గం నుండి రెండు పర్యాయాలు శివసేన పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన డాక్టర్ గౌటే గణేష్. ఉత్తమసేవ అవార్డుల, టెక్సాస్,అమెరికా లో వున్న డేస్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ ద్వారా సోషల్ సర్వీస్ లో డాక్టరేట్ సర్టిఫికెట్ డాక్టర్, పి.అబ్దుల్ రెహ్మాన్ అందజేశారు. వారు మాట్లాడుతూ ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ సికింద్రాబాద్ నుండి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, పి.అబ్దుల్ రెహ్మాన్, నేషనల్ కన్సుమర్ రైట్స్ కమీషన్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్. హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్, టి.ప్రసన్నకుమార్, గాడ్ సన్ హెూలీ స్పిరిట్ థియోలాజికల్ అకాడెమీ చైర్మన్, ఆర్చ్ బిషప్,రైట్స్ రెవరెండ్,డాక్టర్. ఎం.వర ప్రసాద్, ఛాన్స్ లర్, డాక్టర్. సి.హెచ్.స్టీవెన్ రాజ్. రిజిస్ట్రర్. డాక్టర్.కె.మరియ కుమర్. ప్రిన్సిపల్. డి.పి.రాజు. ఎగ్జామ్ కంట్రోలర్. వైస్ చాన్సలర్, బిషప్.ప్రవీణ్ కుమార్. డా.సుజన డా.ప్రియాంక తెలంగాణ కోఆర్డినేటర్, డాక్టర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గంగనమ్మ చెరువుపై వంతెన నిర్మాణం చేపట్టాలి



**చింతూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఏడుగుర్రాలపల్లి గ్రామం గంగనమ్మ చెరువు పంట కాలువ కు ఎన్ హెచ్ 30 రోడ్డు పై వంతెన నిర్మాణం చెపట్టి రైతులకు పంట నీరు అందించాలని చింతూరు ఐ టీ డీ ఏ పీవో కి వినతి పత్రం అందిచారు. బుధవారం ఏడుగురాళ్లపల్లి గ్రామ రైతులు సిపిఎం నాయకులు మల్లం సుబ్బమ్మ చింతూరు ఐ టి డి ఏ పిఓ ని కలిసి ఎన్.హెచ్ 30 రోడ్డు నిర్మాణంలో ఏడుగుర్రాలపల్లి గ్రామంలో రైతులకు సాగునీరు అందిస్తున్న పంట కాలువ పూర్తిగా మూసేయడం వంతెన నిర్మాణం చేపట్టకుండానే రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని జాతీయ రహదారి రోడ్డుకు పంట కాలువపై వంతెన నిర్మాణం చేపట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని లేకపోతే రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుందని 200 ఎకరాలు పూర్తిగా సాగుకు దూరం అవుతాయని ఈ ప్రాంతంలో వర్షాధారంతో సాగేటటువంటి వ్యవసాయానికి చెరువులు కాలువలు చాలా కీలకమని అధికారులు ఈ విషయాన్ని గుర్తించి తక్షణమే పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా ఐటిడిఏపీఓ అని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సవలం కన్నయ్య, సవలం దేశయ్య, ఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేతలను విస్మరించిన బిజెపి

- వారు బీసీలు కావడమే పాపమా..!
- ఆలే నరేంద్ర, నంద రాజ్ గౌడ్ విగ్రహాల ఏర్పాటుకోసం ఏళ్ల తరబడి నిరీక్షణ
- బిజెపి నేతల తీరుతో సీనియర్ ల అసంతృప్తి





అంబర్ పేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్): హైదరాబాద్ నగరంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన ఆ పార్టీకి చెందిన దివంగత నేతల సేవలను ఆ పార్టీ అధిష్టాన వర్గం గుర్తించడం లేదనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ప్రధానంగా హిమాయత్ నగర్ నియోజకవర్గం నుండి బిజెపి తరపున మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహించిన ఆలే నరేంద్ర, తిలక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గా ప్రాతినిధ్యం వహించిన దివంగత నందరాజ్ గౌడ్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. బిజెపి అంటే టైగర్ నరేంద్ర. టైగర్ నరేంద్ర అంటే బిజెపి అని అప్పట్లో హైదరాబాద్ నగరమంతా మారుమోగింది. నగర అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా నరేంద్ర పార్టీకి ఎనలేని సేవలు అందించి 10 ఏళ్ల క్రితం మృతి చెందారు. అదేవిధంగా మాజీ కార్పొరేటర్ నందరాజ్ గౌడ్ నగర బిజెపి యువమోర్చా అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారు. 1993లో నందరాజు గౌడ్ కార్పొరేటర్ గా ఉన్న సమయంలోనే బాగ్ అంబర్ పేట్ ప్రాంతంలో ఐఎస్ఐ తీవ్రవాదుల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. ఈ ఇద్దరు నేతలు హైదరాబాద్ నగరంలో హిమాయత్ నగర్ నియోజకవర్గం(ప్రస్తుతం అంబర్ పేట నియోజకవర్గం)లో తమదైన ముద్రను వేశారు. అయితే పార్టీకి ప్రజలకు ఎనలేని సేవలందించిన ఆలే నరేంద్ర, నంద రాజ్ గౌడ్ సేవలను బీజేపీ అధిష్టాన వర్గం పూర్తిగా విస్మరించిందని విమర్శలు వస్తున్నాయి. అప్పట్లోనే ఈ దివంగత నేతల కాంస్య విగ్రహాలను అంబర్ పేటలో ఏర్పాటు చేయాలని బిజెపి కార్యకర్తలు అధిష్టానంపై వత్తిడి తెచ్చారు. దివంగత నందరాజు గౌడ్ హత్యకు గురైన ప్రాంతంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సోదరుడు బాలరాజు గౌడ్, పార్టీ సీనియర్ నేత శ్రీనివాస్ ముదిరాజులు 2004లో హిమాయత్ నగర్ నియోజకవర్గం శాసనసభ్యుడుగా ప్రాతినిధ్యం వహించిన కిషన్ రెడ్డి విన్నవించారు. అయితే ఏళ్లు గడుస్తున్నా దివంగత నేతలు నరేంద్ర, నంద రాజ్ గౌడ్ ల కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయడంలో బిజెపి అధిష్టానం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పార్టీ సీనియర్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇద్దరు బీసీ నేతలు కావడంవల్లనే అధిష్టాన వర్గం వారి సేవలను గుర్తించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా దివంగత నంద రాజ్ గౌడ్ స్మారకార్థం ప్రతి ఏడాది పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ క్రికెట్ మ్యాచ్ లను నిర్వహించేవారు. అయితే పార్టీ అధిష్టాన వర్గం నుంచి సరైన ప్రోత్సాహం అందక పోవడంతో అర్ధాంతరంగా నంద రాజ్ గౌడ్ స్మారక క్రికెట్ పోటీలను నిలిపి వేసినట్లు తెలిసింది. అదేవిధంగా మూడు పర్యాయాలు బిజెపి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఆలే నరేంద్ర జయంతి, వర్ధంతిని సైతం అధిష్టాన వర్గం నిర్వహించక పోవడం పట్ల సీనియర్ కార్యకర్తలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

## పశువుల తొట్టి నిర్మించాలని నిరసన

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం



**గంభీరావుపేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని దోసెలగూడం కాలనీలో పశువులతోటి నిర్మించాలని మాల మహానాడు సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు.వారు మాట్లాడుతూ,గతంలో మూగ జీవాల దాహర్తి తీర్చడానికి దోసలగూడెం కాలనీలో పశువుల తొట్టిని నిర్మించారు. గతంలో మాజీ కార్మిక శాఖ మంత్రి సుద్దాల దేవయ్య బోరు వేయించారు. తధానంతరం అట్టి పశువుల తోటి కూలిపోయింది.కొందరు స్వార్ధ నాయకులు,అట్టి పశువుల తొట్టి స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముగజీవాల దాహార్తిని తీర్చడానికి చొరవ చూపించి అదే స్థలంలో పశువుల తోటి నిర్మించాలని కోరారు. నిరసన కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు,మండల అధ్యక్షులు లక్కం బాబు, నాయకులు బరిగల జీవన్, దోసల కార్తిక్, దోసల రామచేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడి ప్రాణాలను రక్షించిన అక్క



**పాలకుర్తి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండలంలోని చెన్నూర్ గ్రామానికి చెందిన అరకల స్రవంతి-రాము దంపతుల కూతురు మధుప్రియ (10) అబ్బాయి మనివర్ధన్ (6) ఈనెల 9న తేదీన ఉగాది పండుగ రోజు తల్లి, తండ్రి ఇంట్లో లేని సమయంలో మనివర్ధన్ వాటర్ హీటర్ ఆన్ లో ఉండగా తెలియక దాన్ని పట్టుకోగా ఎలక్ట్రిక్ షాక్ వచ్చింది. అలానే హీటర్ వదలక ఏడుస్తూ ఉండగా స్నానం చేస్తున్న అతని అక్క మధుప్రియ విని వెంటనే అక్కడికి వెళ్లి సమయస్ఫూర్తితో హీటర్ ప్లగ్ తీయడానికి ప్రయత్నించగా అది రాకపోయేసరికి కనెక్ట్ చేయబడిన వైర్ నీ చేతి చుట్టూ చుట్టుకుని గట్టిగా లాగి అవతల పడవేసి తమ్ముడిని కాపాడింది. ఆమె సమయస్ఫూర్తితో అతని ప్రాణాలు కాపాడింది. తర్వాత తల్లి తండ్రి చుట్టూ ఉన్న ప్రజలందరూ వచ్చి ఇంత చిన్న వయసులో ఆమె ధైర్యానికి అమ్మాయిని మెచ్చుకున్నారు. మనివర్ధన్ క్షేమంగా ఉన్నాడు. చిన్నారి ధైర్య సాహసాలను గ్రామస్తులందరూ కొనియాడారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా

### మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి



**పెబ్బేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలోని మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి బుదవారం 100 మంది ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు.రంజాన్ పండుగ జరుపుకోనున్న నేపథ్యంలో వారి నివాసంలో ముస్లింలకు రంజాన్ తోఫా పేరిట కానుకలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి మాట్లాడుతూ,భక్తి విశ్వాసాలకు ప్రతీక రంజాన్ పండగ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఎండి ముస్తాఖ్,ఖాజా,అక్రమ్ ముస్లిం నాయకులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



విశాఖలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.నవ జవాన్ భారత్ సభ సభ్యులు ఈవీఎంలు రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. దీనిపై స్థానికులు వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో పరస్పరం తోపులాడుకున్నారు. ఈ ఘటనతో నవ జవాన్ సభ్యుల చొక్కాలు చినిగాయి ఈ ఘటనపై వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

*-విశాఖపట్నం, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

## అడ్డగూడూరుకు బునాదిగాని కాలువ

### భువనగిరి సిపిఐ (ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్



**అడ్డగూడూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భువనగిరి పార్లమెంటు సిపిఐ (ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ అడ్డగూడూరు మండలం అభివృద్ధిలో వెనక పడడానికి కారణం గత పాలకుల నిర్లక్ష్యం వల్లే అన్నారు.అడ్డగూడూరు మండలానికి బునాదిగాని కాలువ తీసుకువస్తామని గత పది పదిహేను సంవత్సరాల నుంచి ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు మాటలు చెబుతున్నారు.ఏదైనా ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి గెలిచినంక ప్రజలని ప్రజా సమస్యలను పట్టించుకోవట్లేదు అన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు.స్థానిక సమస్యల ఎజెండగా పేదల కోసం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి బుర్రు అనిల్, సీనియర్ నాయకులు వల్లంబట్ల శ్రీనివాసచార్యులు, సిపిఐ (ఎం) మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు రాజయోగం పుస్తకం అందజేత

### న్యాయవాది నరేందర్ గౌడ్



**తాండూరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని చర్ల పటేల్ గూడా నివాసి అయిన న్యాయవాది నరేందర్ గౌడ్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలిసి, తెలుగు నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వివేకానంద రాజయోగం పుస్తకాన్ని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డికి బహుకరించారు. ఈ సందర్భంగా న్యాయవాది నరేందర్ గౌడ్ మాట్లాడుతూ బిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. సామాజిక సేవలో పాల్గొనడంలో వారు ముందు వరుసలో ఉంటారని పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు అండగా ఉంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు పొంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తారని, నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తారని ఆకాంక్షించారు.

## వలిగొండలో ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు



**వలిగొండ, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దేవిశ్రీ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినారు. రంజాన్ కానుక సందర్భంగా ముస్లిం సోదరులకు విఫ్తర్ విందు ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు మహమ్మద్ రావుఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఎంపీపీ నూతి రమేష్ రాజుకు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డికి వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## టీటీడీ కార్యనిర్వహణాధికారిగా గౌతమి



తిరుపతి, ఏప్రిల్ 10 (నిఘాన్యూస్): తిరుమల తిరుపతి దేవస్థానంలో సంయుక్త కార్యనిర్వాహణాధికారిణిగా బాధ్యతలు చేపట్టిన గౌతమిని టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి చీరల కిరణ్ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తితిదే సంయుక్త కార్యనిర్వహణాధికారి గా పదవీ బాధ్యతలు చేపట్టిన గౌతమిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన తితిదే ఎంప్లాయిస్ బ్యాంకు తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, సభ్యులు పెరుమాల్, మురుగన్, మునీంద్ర, వెంకటేశ్వర బాబు, జల్లా శివ, తులసమ్మ, సారిక, ధరణి కుమార్, తేజేశ్వర్ రెడ్డి, రవి కుమార్, యుగంధర్ రెడ్డి, ఈశ్వర్ నాయక్,వినోద్, హరిహర ప్రసాద్, శ్రీ బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసారు.

# బిఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ లో పదవులు

- యాసీన్ షరీఫ్ కు మైనార్టీ విభాగం చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల నిరసన
- బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన వారికి పార్టీ పదవులు ఇవ్వడం ఎంతవరకు సబబు

MINORITY DEPARTMENT

**అంబర్ పేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** కొత్తగా కాంగ్రెస్ లో చేరిన వారికి అధిష్టానవర్గం పార్టీలో కీలక పదవులు ఇవ్వడం పట్ల అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన ఆ పార్టీ మైనార్టీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, గత పది ఏళ్లుగా అధికారంలో లేకున్నప్పటికీ తాము క్రియాశీలకంగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశామని మైనార్టీ నాయకులు తెలిపారు. అయితే పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన తమను కాదని కొత్తగా బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన వారికి అధిష్టాన వర్గం కీలక పదవులు కట్టబెడుతుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబర్ పేట డివిజన్ కు మహమ్మద్ యాసీన్ షరీఫ్ గత కొన్నేళ్లుగా బిఆర్ఎస్ పార్టీలో ఉండి ఆ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషిచేసి కాంగ్రెస్ కు తీరని ద్రోహం చేశాడని వారు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చి కాంగ్రెస్ లో చేరాడని వారు తెలిపారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన తమకంటే జూనియర్ అయినా యాసీన్ షరీఫ్ కు ఖైరతాబాద్ జిల్లా మైనార్టీ విభాగం చైర్మన్ పదవిని పార్టీ అధిష్టాన వర్గం ఇవ్వడం పట్ల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇసాం, మమ్మద్ షాబాజ్ లు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇటీవల బిఆర్ఎస్ నుంచి వచ్చిన షౌకత్ కు అంబర్ పేట నియోజకవర్గ మైనార్టీ విభాగం ఇన్చార్జి పదవి ఇవ్వడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎంతోమంది మైనార్టీ సీనియర్ నాయకులు ఉండగా ఇతర పార్టీలనుంచి వచ్చిన వారికి కీలక పదవులు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ విషయంలో పార్టీ అధిష్టాన వర్గం పునరాలోచించాలని సీనియర్లకు పార్టీ పదవులు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

# సినీ రంగంలో పట్టు సాధిస్తున్న సతీష్ పేటేటి



**మధిర, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** సినీ వినీలాకాశంలో మంచి దర్శకుడుగా గుర్తింపు సాధించడమే తన లక్ష్యమని వర్ధమాన దర్శకుడు సతీష్ పేటెటి పేర్కొన్నారు.మధిర నియోజకవర్గ పరిధిలోని ఎర్రుపాలెం మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన నవ యువ దర్శకుడు సతీష్ చిన్నతనం నుండి సినీ రంగంపై మక్కువతో సినిమా మీద ప్రేమతో చదువుకుంటూ మధ్య మధ్యలో సినిమా ప్రయత్నాలు చేస్తూ సినిమా రంగంలోకి ప్రవేశించాలని తల్లి ఇచ్చిన పదివేల రూపాయలతో హైదరాబాద్ వెళ్లి అనేక ఇబ్బందులు పడుతూ ఎవ్వరి సహకారం లేకుండా చిన్న చిన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఎన్నో ఒడిదుడుకులను అధిగమిస్తూ తనకు వచ్చిన అవకాశాలతో సెట్ ప్రొడక్షన్ వర్క్ చేస్తూ దర్శకుడు అవ్వాలని దృఢ సంకల్పంతో జీ తెలుగు,ఈటీవీ సీరియల్ లో అసిస్టెంట్, అసోసియేట్ డైరెక్టర్ గా చేసి కొన్ని సినిమాలకు అసోసియేట్, అసోసియేట్ డైరెక్టర్ గా చేసి ఇప్పుడు దర్శకునిగా అడుగు పెట్టాడు ప్రస్తుతానికి ఒక నూతన చిత్రానికి దర్శకత్వం వహించగా అది ఇటీవల ఖమ్మం పట్టణంలో మూడవ షెడ్యూల్ తో సినిమా పూర్తి చేసారు.ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది.అన్ని కార్యక్రమాలను త్వరితగతన పూర్తి చేసి త్వరలోనే టైటిల్ టీజర్ చిత్ర విశేషాలను ప్రకటించబోతున్నానని ఆ సినిమా విడుదల తర్వాత మరో కొన్ని సినిమా ప్రాజెక్టు పనులు కూడా ఉన్నాయని సతీష్ తెలిపారు.కుటుంబ సభ్యుల,ప్రేక్షక అభిమానుల ఆదరాభిమానాలతో మంచి దర్శకుడిగా గుర్తింపు సాధించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా సతీష్ తెలిపారు.

# గగన్ పహాడ్ వద్ద నఖిలీ సిగరెట్లు పట్టివేత

### గుట్టు రట్టు చేసిన రాజేంద్రనగర్ ఏస్ఓటీ పోలీసులు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఆర్.జి.ఐ.పోలీస్ స్టేషన్ పరిధిలోని గగన్ పాహాడ్ వద్ద నకిలీ సిగరెట్ల స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు చేసిన రాజేంద్రనగర్ ఎస్ఓటీ పోలీసులు.డిటర్జెంట్ పౌడర్ ముసుగులో నఖిలీ సిగరెట్లను స్మగ్లింగ్ కు తెర లేపిన కేటుగాళ్లు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.గగన్ పహాడ్ వద్ద ఓ పార్కింగ్ లో రెండు కోట్ల17 లక్షల42 వేల 500 వందలు విలువ చేసే వివిధ కంపెనీలకు చెందిన సిగరెట్లను గుర్తించడం జరిగిందన్నారు. బీహార్ రాష్ట్రం నుండి పాట్నా మీదుగా హైదరాబాద్ కు ఓ భారీ కంటైనర్ లో సిగరెట్లను ఎక్స్ పోర్ట్ చేస్తున్నారని విశ్వసనీయత సమాచారం ప్రకారం దాడులు చేసి కోట్ల విలువ రూపాయలు విలువ చేసే నఖిలీ సిగరెట్లను పట్టుకోవడం జరిగింది అన్నారు. హైదరాబాద్ ముషీరాబాద్ లోని శ్రీరామ ఎంటర్ ప్రైజెస్ పేరు మీద డెలివరీ అడ్రస్ ఉందని,శ్రీరామ్ ఎంటర్ ప్రైజెస్ చిరునామా ఆధారంగా పూర్తి వివరాలు స్వీకరించే పనిలో పడ్డ పోలీసులు.బీహార్ రాష్ట్రానికి చెందిన నలుగురినీ అదుపులోకి తీసుకోవడం జరిగిందని మరో నిందితుడు పరారీలో ఉన్నాడని తనకోసం కూడా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. సిగరెట్లు స్మగ్లింగ్ చేస్తున్న కంటైనర్ కు జిపిఆర్ఎస్,అమర్చడం జరిగిందని ఈ విషయం యజమానికి తప్పా మరెవరికీ తెలియదన్నారు.ఎంత కాలం నుండి ఈ దందా కొనసాగుతుందనే విషయాన్ని కూపి లాగుతున్న పోలీసులు ఈ నకిలీ సిగరెట్లను ఏ ఏ రాష్ట్రలకు తరలించారనే పూర్తి సమాచారాన్ని స్వీకరిస్తున్న పోలీసులు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

# పెబ్బేరులో దొంగల బీభత్సం ఏకంగా తొమ్మిది షాపుల్లో చోరీ

### దర్యాప్తు చేస్తున్న పోలిసులు




**పెబ్బేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మంగళవారం అర్ధరాత్రి, తెల్లవారితే బుధవారం వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో గుర్తు తెలియని దుండగులు దుకాణాల షట్టర్లను రాడ్లతో పైకి లేపి చోరీకి పాల్పడ్డారు.ఒకేసారి 9 దుకాణాల్లో చోరీలకు పాల్పడ్డారు.లేడీస్ కార్నర్ షాపులో 45వేలు, మొబైల్ షాపులో 25వేల విలువ గల ఫోన్లు దొంగలు ఎత్తుకెళ్లినట్లు తెలుస్తోంది. పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణంలోని బస్టాండు ఎదురుగా ఉన్న మేఘన లేడీస్ కార్నర్, మొబైల్ షాపు దుకణాల్లో గుర్తు తెలియని దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. తోమాలపల్లి గ్రామానికీ చెందిన గుడిసె మేఘనకు చెందిన షాపులో రూ.45వేలు,తిప్పాయిపల్లి గ్రామానికీ చెందిన మొబైల్ షాపులో 25 వేల విలువ గల వస్తువులు, దొడ్ల డైరీలో 6వేలు, కిరాణంలో 4వేలు, దొంగతనానికి గురయ్యాయని బాధితులు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కాంప్లెక్స్ లోని దుకాణాలలో చోరీ జరిగిన సమయంలో ముగ్గురు లేదా నలుగురు యువకులు తెల్లటి స్కూటీపై తచ్చాడుతున్నట్లు ఇతర షాపుల వద్ద నున్న సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని ఆధారంగా చూసుకొని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలుస్తోంది.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పెబ్బేరు ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కాంప్లెక్స్ లోని దుకాణాలలో చోరీ జరిగిన సమయంలో ముగ్గురు లేదా నలుగురు యువకులు తెల్లటి స్కూటీపై తచ్చాడుతున్నట్లు ఇతర షాపుల వద్ద నున్న సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటి ఆధారంగా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

# ఇంటింటా భూమన ఎన్నికల ప్రచారం

### భూమన వెంటే మేయర్ శిరీష



**తిరుపతి, ఏప్రిల్ 11 (నిఘా న్యూస్):** టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి బుధవారం సాయంత్రం స్థానిక 30వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి వెంట పాల్గొనగా, 30 వ డివిజన్ కార్పొరేటర్ కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కల్పన, రామస్వామి వెంకటేశ్వర్లు, తిరుత్తణి శైలజా, శ్యామల, ఆదిలక్ష్మి, సునీత,రేవతి,వైఎస్సార్ సీపీ నాయకులు ఇమ్రాన్ సాహెబ్ యాదవ కృష్ణ, షామియానా శీను, రోశయ్య యాదవ్, షర్మిల, కట్టా గోపి యాదవ్, దినేష్ రాయల్, బత్తల గీతా యాదవ్ రాచవేటి చిన్న ముని రాయల్, కొండ ముని రెడ్డి, కేఎమ్ సత్యా, విజయా రెడ్డి,ఎన్ వీ సురేష్ రాయల్, చందు రాయల్, తలారి రాజేంద్ర, బొమ్మగుంట చిరంజీవి శివశంకర్ రెడ్డి, పలకల రామకృష్ణయ్య, పునీత, పుష్ప యాదవ్,కొత్తపల్లి దామోదరం, లోకేష్,రవి రెడ్డి,శరత్ యాదవ్, రాచవేటి రామ్మూర్తి, బోనాల్ శీను మురళి యాదవ్, వంశీ మునికృష్ణారెడ్డి, సుధీర్ రెడ్డి వెంకటేష్, గల్లా కవితా రాయల్ దుర్గం శ్రీనివాసులు రెడ్డి, స్టోర్ మురళి, మధు సూదన్ నాయుడు ముదూరు మునిరామి రెడ్డి, ఆర్వీ మగి మొదలియార్, విజయా రాయల్, బచ్చు ప్రకాష్, విజయలక్ష్మి రాయల్, కంకణాల రమేష్ నాయుడు, తాళ్లూరు ప్రసాద్, మాధవ నాయుడు, బాలాజీ, లల్లీ వెంకటేష్, బచ్చు పెరుమాళ్ విడగొట్టు రమణ, బస్వా బాల సుబ్రమణ్యం, పెరుగు బాబు యాదవ్, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ కు భారత రత్న ఇవ్వాలి

### వాల్దాస్ చంద్రశేఖర్ డిమాండ్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి భారత రత్న ఇవాలని జాతీయా బీసీ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ చంద్రశేఖర్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపన్న గౌడ్ మొట్ట మొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడని అన్నారు.అలాంటి మహెూన్నతమైన వ్యక్తికి భారత రత్న ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి గౌడ్, మహేష్, శ్రీను, మహేష్,దినేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మార్పు కోసం ఓటేయాలి

### తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మహిళలు మార్పుకు ఓటేయాలని తెలుగుదేశం బిజేపీ జనసేన బలపరుస్తున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు బలపరిచెందుకు రానున్న ఎన్నికల్లో తనను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం బిజేపీ. జనసేన పార్టీ మహిళల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపి అభ్యర్థి వరప్రసాద్ సతీమణి లక్ష్మి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు సతీమణి సత్యవతి పాల్గొన్నారు. మహిళల ఆత్మీయ సమావేశం కు ముఖ్యఅతిథిగా ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. మహిళలు శుభసూచకానికి చిహ్నం అని శ్రీనివాసులు అన్నారు. పొత్తుల్లో భాగంగా తిరుపతి సీటు జనసేనకు కేటాయించడంతో సైకిల్ స్థానంలో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. పవన్ కళ్యాణ్. ఆశయాల సాధన కోసం మహిళలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పెబ్బేరు పట్టడానికి చెందిన కే బాలస్వామి బి ఆర్ ఎస్ నాయకులు కూతురు సౌజన్య అల్లుడు ప్రవీణ్ నూతన వధూవరుల వివాహానికి హాజరు కాలేక పోయినందున ఇంటికి వెళ్లి దంపతులను ఆశీర్వదించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.

*-పెబ్బేరు, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):*

## రజాకార్లను మరిపిస్తున్న ఎంఐఎం ఆగడాలు

- మగ్గిస్ పార్టీకి కాంగ్రెస్ మద్దతునీయడం దారుణం
- పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలత



**హైదరాబాద్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఎంఐఎం అన్యాయాలు, అక్రమాలు చేస్తుందని హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవి లత ఆగ్రహం వ్యక్తపరిచారు. నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో బిజేపీ పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశంలో ఆమె ప్రసంగించారు. మా కార్యకర్తలే మా బలం, ధైర్యం. మైనార్టీ మహిళల కోసం సైతం అనేక పథకాలు అందిస్తాం అని ఆమె హామీ ఇచ్చారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ధర్మంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నానని మాధవి లత విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అన్యాయం చేస్తుంది. రజాకార్ లకు మద్దతు ఇస్తుంది. ఎన్నికల కోసం ఎవరితోయిన మేం కలుస్తామంటు తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ ఏం చెప్తుంది. అన్యాయాలు, అక్రమాలు, జరిగాయి. ఇక్కడ అభివృద్ధి జరగలేదు. మేం అన్ని పండుగలలో కలుస్తాం, వారు హిందూ పండుగలలో కలుస్తారా అని ప్రశ్నించారు. హైద్రాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి కార్యకర్తల సన్నాహక సమావేశంలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి మాధవిలత. ఈసారి 40 సంవత్సరాల చరిత్రని బిజెపి తిరగరాస్తుందని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ రాజకర్లతో కలిసి,అక్రమాలకుపాల్పడిందనిఇప్పుడుఎంఐఎంతోకలిసి పనిచేస్తుందని ఆరోపించారు. హైదరాబాద్ పక్కనే ఉన్న బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ లాగా ఓల్డ్ సిటీని అభివృద్ధి చేస్తాం అని మాధవి లత భరోసా కల్పించారు.

## అవిశ్వాసం పెట్టించి...

# మోసం చేసిన మల్లారెడ్డి



- నేడు కాంగ్రెస్ లో చేరనున్న ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ పావని యాదవ్
- మల్లారెడ్డి తీరుతో రాజీనామాకు సిద్ధమైన బిఆర్ఎస్ నేతలు
- మున్సిపల్ చైర్ పర్సన్ పై వీగిన అవిశ్వాసం
- బల నిరూపణలో హాజరుకాని సభ్యులు

**మట్కేసర్, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావన యాదవ్ పై సొంత పార్టీకి చెందిన కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. గత నెల 16న బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఛైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్ పై ఆ పార్టీకి చెందిన 12 మంది కౌన్సిలర్లు మేడ్చల్ జిల్లా కలెక్టన్ కు అవిశ్వాసం నోటీసు అందజేశారు. ఘట్ కేసర్ మున్సిపల్ కార్యాలయంలో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన అవిశ్వాస తీర్మానంపై బుధవారం సమావేశం జరిగింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సమావేశంలో చైర్ పర్సన్ తో పాటు అవిశ్వాసం నోటీసు ఇచ్చిన వైస్ చైర్మన్ మాధవ రెడ్డి టీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇతర పార్టీ కౌన్సిలర్లు హాజరు కాలేదు మధ్యాహ్నం ఒకటి గంటల వరకు ఇదువర్గాల కౌన్సిలర్లు ఒక్కరు కూడ హాజరు కాక పోవటంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. నివేదికను జిల్లా కలెక్టన్ అంద జేయమన్నట్లు పేర్కొన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి స్వయంగా కౌన్సిలర్ లను ప్రోత్సహించి అవిశ్వాసం పెట్టించారని చైర్మన్ ముల్లి పావని యాదవ్ విమర్శలు చేస్తు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. చైర్ పర్సన్ పై తమతో అవిశ్వాసం పెట్టించి. నెగ్గకుండా వీగిపోయేలా సహకరిస్తానని చైర్ పర్సన్ కు ఎమ్మెల్యే హామీ ఇవ్వటంతో పాటు అవిశ్వాసం నోటీసులో సంతకాలు చేసిన కొంత మంది కౌన్సిలర్లను చైర్ పర్సన్ వెంట క్యాంపుకు తరలించి ఆవమానపరిచారని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధం అయ్యారు. ఇరువర్గాలు పార్టీని వీడిందుకు సిద్ధం కావటంతో ఘట్కేసర్ లో టీఆర్ఎస్ కనుమరుగు కానుంది. అవిశ్వాసం జరిగే సమావేశం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుకుండా అడిషనల్ సెక్టర్ శ్రీనివాస్ అధ్వర్యంలో బారి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### నేడు కాంగ్రెస్ పార్టీలో చేరనున్న చైర్ పర్సన్ పావని యాదవ్

బిఆర్ఎస్ పార్టీ ప్రతిష్టత కు ఎవలేని కృషి చేయటంతో పాటు మున్సిపల్ అభివృద్దే లక్ష్యంగా పని చేసిన నాపై బిఆర్ఎస్ సభ్యులే ఆవిశ్వాస నోటీసు ఇవ్వటం బాధ కలిగించిందని, ఎమ్మెల్యే మల్లారెడ్డి తనపై పెట్టిన ఆవిశ్వాసాన్ని ప్రోత్సహించి మోసం చేసినందున టీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. తమ మద్దతు దారులు, అనుచరుల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చైర్ పర్సన్ పావని యాదవ్ ప్రకటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పాపని యాదవ్ పై పెట్టిన అవిశ్వాసం నెగ్గకుండా మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్బసాని యాదగిరి యాదవ్ చక్రం తిప్పాడు. మెజారిటీ సభ్యులు అవిశ్వాసంపై సంతకం పెట్టగా అందులోని ముగ్గురు కౌన్సిలర్లు అవిశ్వాసానికి మద్దతు చేయకుండా చైర్ పర్సన్ వెంట క్యాంప్ కు తరలించారు. దింతో మెజారిటీ లేక వైస్ చైర్మన్ మాధవ రెడ్డి తో పాటు కౌన్సిలర్లు వెనుకకు తగ్గటంతో ఆవిశ్వాసం వీగిపోయింది.



గ్వాలియర్ లో జరిగిన 51టవ జాతీయ క్యారం పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన పిఎస్ పిబి ఆటగాడు కే.శ్రీనివాస్, మరో ఆటగాడు ఎస్.ఆదిత్య పై 25-0, 25-6 తేడాతో విజయం సాధించి పురుషుల సింగిల్స్ ఛాంపియన్ గా నిలిచాడు. అలాగే తెలంగాణ మహిళల టీం క్యారం పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచింది.

– బషీర్ బాగ్ ఏప్రిల్ 10(నిఘా న్యూస్)

## ఖద్దరు ముసుగులో కబ్జాలు

### ఎర్రి మొహంతో కమిషన్ల కోసం క్యూ క అధికారులు

### తక్షణమే ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని ఫిర్యాదు

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 10(నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తాలో ఉన్న ప్రభుత్వ భూమి కొందరు స్థానికులు ఆక్రమించి శ్రీనివాస బార్ కు అద్దెకు ఇచ్చిన ప్రభుద్దులు. వివరాల్లోకి వెళితే సర్కిల్ పరిధిలోని ఆరాంఘర్ చౌరస్తా సర్వే నంబర్ 72 లో ఉన్న సుమారు 600 వందల గజాల స్థలాన్ని రాజకీయ ముసుగు వేసుకుని కొందరు ప్రభుత్వ స్థలం కబ్జా చేశారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకొని కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ రాజేంద్రనగర్ తాహసిల్దార్,ను మర్యాదపూర్వకంగా కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పిట్టల దయానంద్ ముదిరాజ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖద్దరు చొక్కాలు వేసుకుని ప్రభుత్వ భూములను కాజేస్తున్నారని అన్నారు.కోట్ల రూపాయలు విలువచేసే ఆరు వందల గజాల స్థలాన్ని తక్షణమే పరిరక్షించి కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



రాజేంద్ర నగర్ తాహసిల్దార్ కు ఫిర్యాదు చేస్తున్న పిట్టల దయానంద్



## నాగారం ఎస్వి నగర్ లో బస్ షెల్టర్ మాయం

### వెంటనే ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ అనిత రెడ్డి డిమాండ్



**కీసర, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధి ఎస్వి నగర్ ప్రధాన రహదారి పై రాయల్ ఓక్ ఫర్నిచర్ షాప్ ప్రక్కన నిర్మాణం జరుగుతున్న భారీ షెడ్ నిర్మాణదారుడు తన స్వప్రయోజనల కోసం తన షెడ్ నిర్మాణానికి అడ్డుగా ఉన్న బస్ స్టాండు ను ఉన్నపళంగా అక్కడి నుంచి తొలగించాడు. ప్రజా అవసరాల కోసం టిఎస్ఆర్టిసి నిర్మించిన బస్టాండ్లను అక్కడ ఎన్నో సంవత్సరాలనుండి ప్రయాణికులకు సేవలు అందిస్తున్న ఫుట్‌ఫాత్ పై ఉన్న బస్సు స్టాప్‌ను ఎన్నికల కోడ్ ఉన్న సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి బస్ స్టాండ్ ను మాయం చేయడం ఎంతవరకు సమంజసం. దీనిపై తక్షణం సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని కోరారు. అలాగే దాని ప్రక్కనే నాగారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా సుమారు ఆరు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సులభ్ కాంప్లెక్స్‌కు రక్షణ ఉంటుందా అని అనుమానం కలుగుతుంది. ఈ వ్యవహారంలో తెరవెనుక అధికారుల అండదండలు ఉన్నాయా? లేక పాలక పక్ష నాయకుల అండ దండలు ఉన్నాయా? ప్రజా అవసరాలకు భంగం కలిగిస్తున్న ఈ వ్యవహారంలో సదరు అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని పరిసర కాలనీల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు, రాస్తా రోకో కార్యక్రమలు చెపడుతామని 9వ వార్డు కౌన్సిలర్ కోమీరెల్లి అనిత రెడ్డి హెచ్చరించారు.

## ఇంటింటి ప్రచారానికి అనుమతి అవసరం లేదు

### జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్



**శ్రీకాకుళం. ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** ఇంటింటి ప్రచారానికి ముందస్తు అనుమతి అవసరం లేదని, స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించి ఆయా రాజకీయ పార్టీలు ఇంటింటి ప్రచారం నిర్దేశిత వేళల్లో ఎప్పుడైనా చేపట్టవచ్చని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలాని సమూన్ స్పష్టం చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం 41వ వారపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ నూతన నిబంధనల ప్రకారం ఇంటింటి ప్రచారాలకు ఎలాంటి అనుమతి అవసరం లేదని, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎలాంటి సమస్యలున్నా తమకు తెలియజేయాలని, వాటి పరిష్కారానికి ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వివరించారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఇప్పటివరకు 972 వివిధ ఫిర్యాదులు రాగా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకున్నామన్నారు. ఏప్రిల్ 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందని, నామినేషన్ల పరిశీలన ఏప్రిల్ 26వ తేదీన, ఉపసంహరణకు ఏప్రిల్ 29 చివరి తేదీ అని తెలిపారు. రాజకీయ పార్టీలు అనుమతుల కోసం సువిధ, ఎన్కోర్ యాప్ లలో దరఖాస్తు చేసుకోవచ్చని, అనుమతులను ఎలాంటి ఆలస్యం లేకుండా మంజూరు చేస్తున్నామన్నారు. ఇందులో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించాలని, 85 ఏళ్లు పైబడిన, వికలాంగులు, మంచానికే పరిమితమైన వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించామని, ఇది తప్పనిసరి కాదని, మే 12వ తేదీ వరకు హోమ్ ఓటింగ్ సౌకర్యంనకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా సజావుగా ప్రశాంతంగా నిర్వహించేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం అవసరమన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతి రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రౌతు శంకరరావు (వైయస్సార్సీపీ), పిఎంజే. బాబు (టిడిపి), సురేష్ సింగ్ (బిజెపి), లాస సోమేశ్వరరావు (బి.ఎస్.పి), దేశళ్ళ గోవింద మల్లిబాబు (కాంగ్రెస్), రట్టి ప్రకాశరావు (సిపిఎం), ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘాల నేతలతో బాబు భేటీ



**మంగళగిరి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** మాల కుల సంఘాలతో భేటీ అయిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్క అనంద్ బాబు అధ్యక్షతన సమావేశం జరిగింది. మాల లు అందరూ పార్టీ కి కట్టుబడి పని చేస్తామని ప్రభుత్వం రద్దు చేసిన దళితుల పథకాలు తిరిగి పునరుద్దరించాలి అని బాబు హయాంలో దళితుల ఆర్థిక పురోగతి పై ప్రత్యేక శ్రద్ధ చూపరని, వైసీపీ ప్రభుత్వంలో దళితులపై దాడులకు పాల్పడుతున్నారని.. ఈ వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని చంద్రబాబు నాయకత్వంలో దళితులకు పెద్దపీట వేశారని అందుకే మళ్ళీ మీరే రావాలని దళిత నాయకులు తెలియచేసారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ మాల, మాదిగలు నాకు రెండు కళ్ళు లాంటి వారు అని ప్రతి గ్రామం లోని నిరుపేదల అభివృద్ధి మన లక్ష్యం అని, రాష్ట్రంలో నిరుపేదలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని. పార్టీ కోసం ప్రతి గ్రామంలో మీరు పనిచేయాలని మీ అభివృద్ధి నా లక్ష్యం అని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో జై మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడుకి రద్దయిన ఎస్సీ, ఎస్టీ పథకాలను పునరుద్ధించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వైసిపి ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను అమలు పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, జై మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోగులమూడి రాము, ప్రధాన కార్యదర్శి బాపట్ల కిరణ్ కుమార్, అధికార ప్రతినిధి మద్దూరి శ్రీనివాసరావు, మాల మహాసేన అధ్యక్షులు అలగ రవి కుమార్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి జై రాజు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్ తదితర మాల మహానాడు నేతలు భేటీ అవడం జరిగింది.

## అనుమతి లేకుండా సెయింట్ జోసెఫ్ లో అడ్మిషన్లు

- పాఠశాల ముందు బయటాయించిన నేతలు
- బోడుప్పల్ లో అనేక పాఠశాలలో అడ్మిషన్లు
- ఒక్క పాఠశాలనే టార్గెట్ చేసిన నేతలపై విసుర్లు
- ఏఐఎస్ఎఫ్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్



**మేడిపల్లి, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నారని, డొనేషన్ల పేరు మీద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం సెయింట్ జోసెఫ్ పాఠశాలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పాఠశాల ముందు బైఠాయించడం జరిగింది.ఈ సందర్భంగా ఎండీ అన్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అక్రమంగా అడ్మిషన్లు చేస్తూ డొనేషన్ల పేరు మీద అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారు. బిల్డింగ్ నిర్మాణ దశలోనే ఉన్నది. విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేరు. మామూళ్ల మత్తులో ఉన్నారా లేక నిర్లక్ష్యంతో ఉన్నారా అనే సందేహం కలుగుతున్నదని, సెయింట్ జోసెఫ్ పాఠశాల యాజమాన్యం యథేచ్ఛగా విద్యా వ్యాపారం చేస్తున్నదని వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ నాయకులు అరవింద్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 8 మందికి గాయాలు



గంభీరావుపేటలో కుక్కల దాడిలో గాయపడిన వృద్ధుడు

**గంభీరావుపేట, ఏప్రిల్ 10 (నిఘా న్యూస్):** వీధి కుక్కల దాడులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఒకే రోజు ఎనిమిది మందిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపర్చాయి. కుక్కల దాడిలో గాయపడిన వేణుగోపాల్ చారి, అద్నాన్,షాదుల్ల శైబాజ్ తో పాటు నలుగురు మహిళలు ఉన్నారు. గమనించిన స్థానికులు సభ్యులు వెంటనే మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. కుక్కల దాడిలో గాయపడిన నలుగురికి ఎలాంటి ప్రాణాపాయ స్థితి లేదని వైద్యాధికారి డా.సింధుజ తెలిపారు. చికిత్స అందజేసి మందులు అందజేసినట్లు చెప్పారు.మిగతా నలుగురికి ఎక్కువ గాయాలు కావడంతో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు.

# పోలవరంపై చేతులెత్తేసిన వైసిపి

- ఏజెన్సీలో అభివృద్ధి జరగాలంటే సిపిఎంని గెలిపించాలి
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం



**చింతూరు, ఏప్రిల్ 10(నిఘా న్యూస్):** ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కావాలన్నా అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్న చట్టసభల్లో గొంతెత్తి మాట్లాడాలన్నా సిపిఎం పార్టీ అభ్యర్థులను అసెంబ్లీ పార్లమెంట్ స్థానాల్లో గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. బుధవారం చింతూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడినారు. విలీన మండలాల్లో ప్రధాన సమస్య పోలవరం ప్రాజెక్టు ముంపు పునరావాసం కొట్టొచ్చినట్టు కనపడుతున్నాయని గత ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి పోలవరం బాధితులకు ఎటువంటి పునరావాసం ప్యాకేజీ చెల్లించడంలో పూర్తిగా విఫలం అయినాయన్నారు. ఇసుక మాఫియా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు దళితులపై హత్యలు బెదిరింపులు అధికమైనాయన్నారు. ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో త్రాగునీరు సమస్య రోడ్డు సమస్యలు సాగునీరు సమస్యలతో ప్రజలు అల్లాడుతా ఉంటే రాజధానుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వైసిపి అనునాయులకు ఇసుక కాంట్రాక్టులు ముట్టజెప్పి మాఫియా వ్యాపారాలకు తెర లేపింది అన్నారు. ఆదివాసీలకు అండగా ఉన్న జీవో నెంబర్ 3 రద్దుచేసి ఆదివాసీల వెన్ను విరిసిందన్నారు. ఎక్కడికక్కడ అణిచివేతలు బెదిరింపులు వైసీపీ పాలనలో అధికమైన అన్నారు. అభివృద్ధి పనులు చేయకుండా అరాచక కార్యక్రమాలను అడ్డు అదుపు లేకుండా వైసిపి ప్రభుత్వం తోడ్పడింది అన్నారు. మరలా రెండు నెలల్లో ముంపు మండలాల్లో వరదలు వచ్చే ప్రమాదం పొంచి ఉందని ఈసారి మరల వైసీపీకి అధికారం కట్టబెడితే ముంపు ప్రజలందరినీ ముంచటం ఖాయమన్నారు. 2022 సంవత్సరంలో భారీగా వరదలకు నష్టపోయిన ప్రజలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని పోలవరం పునరావాసం పరిహారంపై ప్రశ్నించగా తన వద్ద ఏమీ లేదని కేంద్ర ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకోవాలని తానేమీ చేయలేనని చేతులెత్తేయడం జరిగిందన్నారు. మరలా ఇటువంటి చేతకాని సేవాసచ్చిన పార్టీలకు ఓటు వేసి అధికార పీఠం ఎక్కిస్తే ఈసారి అందరినీ ఆదహ పాతాళానికి తొక్కి వేయడమే జరుగుతుందన్నారు. సిపిఐ కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన రంపచోడవరం సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి లోత రామారావును భారీ మెజార్టీతో గెలిపించి బాధిత ప్రజానీకానికి అండగా నిలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, మండల కార్యదర్శి సీసన్ సురేష్, జిల్లా నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాసరావు, పల్లపు వెంకట్, మట్టం రాజయ్య, మడకం చిన్నయ్య, కారం నాగేష్, మల్లం సుబ్బమ్మ, పెద్ద రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో బీఆర్ఎస్ ఖాళీ

### కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది కౌన్సిలర్లు



**మేడ్చల్, ఏప్రిల్ 10(నిఘా న్యూస్):** మేడ్చల్ మునిసిపల్ లో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన పదిమంది కౌన్సిలర్లు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దీనితో మేడ్చల్లో బిఆర్ఎస్ పార్టీ రానున్న రోజుల్లో కనుమరుగయ్యే అవకాశం ఉందంటున్నారు.






Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com